నవతెలంగాణ
వరంగల్
గురువారం | ఏప్రిల్ 11, 2024 | www.navatelangana.com

కార్మికుని మృతికి కారణమైన కాంట్రాక్టర్‌ను వెంటనే అరెస్టు చేయాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ బస్‌స్టాండ్ వద్ద ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా వాటర్ ట్యాంక్ కూల్చే క్రమంలో మతి చెందిన బొంత రవి (49) అనే కార్మికుని మతికి కారణమైన కాంట్రాక్టర్‌ను వెంటనే అరెస్టు చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.తిరుపతి డిమాండ్ చేశారు. బుధవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వరంగల్ బస్టాండ్ లో కార్మికుడు రవి మృతి చెందిన ప్రాంతాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రూ.76 కోట్ల అంచనా వ్యయంతో అధునాతన సౌకర్యాలతో నిర్మిస్తున్న నూతన బస్టాండ్ పనులను ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు అప్పగించగా ఆయన ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా పాతబస్టాండ్ పరిసర ప్రాంతాలను కూల్చివేసే క్రమంలో రవి అనే కార్మికుడు మతి చెందడమే కాకుండా మరో ముగ్గురు కార్మికులు తీవ్ర గాయాలు పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాణాలు అంటే కాంట్రాక్టర్‌కు లెక్కలేదా అనిప్రశ్నించారు. మృతుడి కుటుంబంతోపాటు గాయపడిన వారిని ఆదు కోవాలని డిమాండ్ చేశారు.

ముస్లీంలకు మంత్రి రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-వరంగల్



రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) ను పురస్కరించుకొని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా చేపట్టే ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, పేదవారికి దానం వంటి కార్యక్రమాలు స్వీయ క్రమశిక్షణను, జీవితంపట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిస్తాయని మంత్రి అన్నారు. మనుషుల్లో సహనం, కరుణ, త్యాగం, పరోపకారం వంటి మానవీయ విలువలను రంజా న్ పండుగ పెంపొందిస్తుందని మంత్రి తెలిపారు. ముస్లింల సంక్షేమానికి, వారి వికాసానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ గంగాజమునా తెహజీబ్ ను కాపాడుకోవటంలో ప్రజలంతా కుల, మతాలకతీతంగా ఏకమై విద్వేషరాజకీయాలకు బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు. అల్లా దయతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.

ఘనంగా డాక్టర్ కడియం కావ్య జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పుట్టినరోజు వేడుకలు కొలహాలంగా జరిగాయి. హన్మకొండలోని వారి నివాసంలో కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లికాంబ మనోవికాస కేంద్రం మానసికవికలాంగ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు డాక్టర్ కడియం కావ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

నీటిఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి : డీపీవో

నవతెలంగాణ-గీసుగొండ



నీటి ఎద్దడి నివారణకు బావులు, బోర్లను నీటి ట్యాంకులను రిపేరు చేసి ప్రజల సౌకర్యార్థం తగుచర్యలు తీసుకోవాలని డీపీవో కే.కల్పన అధికారులను ఆదేశించారు. మండలంలోని పలు గ్రామాల్లో డీపీవో పర్యటించి నీటిఎద్దడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను కార్యదర్శులకు వివరించారు. అనంతరం వైకుంఠధామం, నర్సరీ, డంపింగ్ యార్డు, పల్లె ప్రకతి వనాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ తో పాటు బోరుబావులకు ,బోరు పంపులకు, ట్యాంకులకు ఏమైనా లీకేజీలో ఉంటే వెంటనే వాటిని పూర్తి చేయాలన్నారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రతి కార్యదర్శి వారి గ్రామాల్లో నీటి కొరత లేకుండా చూడాలని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దేవేందర్, ఎంపీఓ ఆడేపు ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శులు నూనె వేణుప్రసాద్, హేమలత, సిబ్బంది అలీ, రాజు, భద్రి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన డక్క కనకయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా అల్లం బాలకిషోర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా రూ.3వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వక్కల సుభాష్ నకినబోయిన నాగరాజు, మర్రి క్రాంతి, చింటూ, క్రాంతి, రవి రఘు, ఏరియా, రంగమూర్తి, ఏరియా స్వామి, రాజు, కిరణ్, శ్యాం, ప్రసాద్, బీరయ్యలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి దొంతి పరామర్శ

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల పరిధిలోని జల్లి గ్రామానికి చెందిన సూదిని చంద్రా రెడ్డి గుండెపోటుతో బుధవారం మరణించగా విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్ల అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్‌నాయక్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, మంచాల సదయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, మాజీ ఎంపీటీసీ బిళ్ళ ఇంద్రసేన రెడ్డి, చెన్నారెడ్డి, బండి హరీష్, రూపిక శ్రవణ్‌కుమార్, బాలు నాయక్, కనక మల్లు, అంబాల రవి, సుమన్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కడియం కావ్యకు టీఎంస్ నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి



కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను బుధవారం హన్మకొండ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, టాస్, కాంగ్రెస్‌పార్టీ మండల యూత్ నాయకులు బోయిని రవికుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాగరాజుకు వివాహ శుభాకాంక్షలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు-మల్లీశ్వరి దంపతుల 35వ వివాహ వేడుకల సందర్భంగా బుధవారం పైడిపల్లి, ఏనుమాముల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్, 14వ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ లు ఎమ్మెల్యే నాగరాజును శాలువతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

హనుమకొండ చౌరస్తా : బుధవారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు - మల్లీశ్వరీల వివాహ వార్షికోత్సవం సందర్భంగా కాంగ్రెస్ భీమారం 55వ డివిజన్ అధ్యక్షులు సంఘాల ప్రేమ్, బూర సారంగపాణిగౌడ్, గోవర్ధన్, ప్రజాప్రతినిధులు బొకే, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

కొలిక్కిరాని బీఆర్ఎస్ అభ్యర్థిత్వం ...కొన'సాగు'తున్న చర్చలు











నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిత్వం కొలిక్కిరాకపోవడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతుంది. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఇప్పటికే ప్రచారంలో బిజీబిజీగా గడుపుతుండగా, నేటికీ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం అభ్యర్థిని ఖరారు చేయలేకపోవడం ఆ పార్టీలో అసహనానికి కారణమైంది. ఒకవైపు ఉద్యమకారులు, మరోవైపు పార్టీకి దూరమైన అభ్యర్థులను మళ్లీ తీసుకువచ్చి అభ్యర్థిగా బరిలోకి దింపడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్టు పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదిలావుంటే రోజుకో కొత్తపేరు తెరపైకి రావడంతో ఏంజరుగుతుందో బీఆర్ఎస్ శ్రేణులు అయోమయానికి గురవుతున్నాయి. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం త్వరితగతిన పార్టీ అభ్యర్థిని ప్రకటించాలని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి. మాజీ సిఎం కేసీఆర్‌కు అభ్యర్థిత్వం గురించి సూచనలు చేయడానికి సైతం నేతలు ముందుకు రావడంలేదు. దీంతో అటు నేతల్లో, ఇటు కేడర్‌లో అభ్యర్థిత్వం విషయంలో అయోమయం నెలకొంది.

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని నేటికీ ఖరారుచేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. తొలుత బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్యను ప్రకటించగా, కావ్య అభ్యర్థిత్వాన్ని తిరస్కరించి పార్టీని వీడి తన తండ్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు కాంగ్రెస్‌లో చేరడం బిఆర్ఎస్‌ను కోలుకోలేని దెబ్బతీసింది. ఈ దెబ్బ నుండి కోలుకోవడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నా ఆ పార్టీకి నియోజకవర్గంలో సమర్థుడైన అభ్యర్థి దొరక్కపోవడం గమనార్హం. రోజుకో అభ్యర్థి పేరు తెరపైకి వస్తుండడంతో పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది.

రోజుకో పేరు..

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిని రాష్ట్ర నాయకత్వం నేటికీ ఖరారు చేయలేదు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ, బిజెపిలు తమ అభ్యర్థులను రంగంలోకి దించాయి. నియోజకవర్గస్థాయి సమావేశాలను సైతం ఆ పార్టీ అభ్యర్థులు నిర్వహిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. బిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపిలో చేరిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌నే బిజెపి తన అభ్యర్థిగా రంగంలోకి దించింది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కావ్యను ప్రకటించాక ఆకస్మికంగా తండ్రి, కూతురు అభ్యర్థిత్వాన్ని కాదని కాంగ్రెస్‌లో చేరడంతో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. 'కడియం' తన కూతురుతో కాంగ్రెస్‌లో చేరడం, కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిగా కడియం కావ్యపేరును ఖరారు చేయడంతో వేగంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని చేస్తూ ముందుకు సాగుతుంది. ఇప్పటికే 'కడియం' తన కూతురిని వెంట పెట్టుకొని పార్లమెంటు నియోజకవర్గంలోని మంత్రి కొండా సురేఖ దంపతులను వారి గృహానికి వెళ్లి మద్దతుకోరారు.

అనంతరం వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, పాలకుర్తి, భూపాలపల్లి, పరకాల నియోజకవర్గాల కాంగ్రెస్ ఎమ్మెల్యే మద్దతు కోరారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమావేశాలను సైతం ఇప్పటికే ఒక రౌండ్ నిర్వహించడం పూర్తయ్యింది. నియోజకవర్గాలస్థాయి సమావేశాలు ముగించి కాంగ్రెస్ పార్టీ మండలస్థాయిలోనూ ప్రచార కార్యక్రమాలను ప్రారంభించింది. ఇదే తరహాలో బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ సైతం బిజెపి కేడర్‌లేని మండలాల్లోనూ సమావేశాలు నిర్వహిస్తుండడం గమనార్హం.

తెరపైకి కొత్త కొత్త పేర్లు..

బిఆర్ఎస్‌కు 'కడియం' గట్టి షాక్‌నిచ్చాక బీఆర్ఎస్ అభ్యర్థిత్వం విషయంలో కొత్త కొత్త పేర్లు తెరపైకి వచ్చాయి. బీఆర్ఎస్‌కు దూరంగా వున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను మళ్లీ బీఆర్ఎస్‌లోకి తీసుకొని పార్లమెంటు అభ్యర్థిగా బరిలోకి దించాలని భావించినా అది ఆచరణకు నోచుకోకపోవడం గమనార్హం. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సతీమణి, నల్లబెల్లి జడ్పీటిసి సభ్యురాలు పెద్ది స్వప్నను రంగంలోకి దింపాలని భావించినా, నాన్‌లోకల్ కావడంతో పార్టీ నాయకత్వం మొగ్గు చూపలేదు. జన్ను పరంజ్యోతి ప్రయత్నిస్తున్నా, ఆయన అభ్యర్థిత్వం విషయంలో పార్టీ సుముఖంగా లేనట్టు కనిపిస్తుంది. తాజాగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్‌రాజు పేరు తెరపైకి వచ్చినట్లు తెలుస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లోనూ 'పగిడిపాటి' స్టేషన్‌ఘన్‌పూర్ బిఆర్ఎస్ టికెట్‌నాశించి భంగపడ్డారు. తాజాగా పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిత్వాన్ని సైతం ఆయన ఆశిస్తున్నారు.

పార్టీ నాయకత్వంపై ఉద్యమకారులకే టికెట్ ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నా, ఆ ఒత్తిడి సైతం పనిచేసేలా కనిపించడం లేదని తెలుస్తుంది. వరంగల్ అర్బన్ జెడ్పీ ఛైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్ పేరు కూడా తెరపైకి వచ్చింది. రోజుకో పేరు తెరపైకి వస్తున్నా, ఇప్పటికీ అభ్యర్థిని ఖరారు చేయడంలో పార్టీ అధిష్టానం ఒక నిర్ణయం చేయలేకపోతుంది. దీన్ని బట్టి పార్టీలో అభ్యర్థి ఖరారు విషయంలో ఎంత ప్రతిష్టంభన నెలకొని వుందో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో 'కడియం' భారీమెజార్టీతో విజయం సాధించడానికి అన్ని రకాల వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు.

జీడబ్ల్యుఎంసీలో కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య



నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌లో 2021లో తీసుకున్న 452 మంది కార్మికుల మార్చి నెల జీతాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య అన్నారు. బల్దియా కార్యాలయం సీఎంహెచ్ఓ ఛాంబర్‌లో బుధవారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఉప్పలయ్య మాట్లాడుతూ కేవలం రూ.10,500తో పనిచేస్తున్న 452 మంది కార్మికులు ఎవరో కొంతమంది పని చేయని పనిదొంగలని, దొరకపట్టకుండా నీతిగా, నిజాయితీగా కష్టపడి పని చేసే కార్మికులు అందరినీ ప్రతిరోజు నాలుగు సార్లు తంబు వేయాలని ఇబ్బంది పెట్టడం సరైంది కాదన్నారు. 452 మంది కార్మికులు పనిచేయకుండానే జీతాలు తీసు కుంటున్నారని చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మి, మున్సిపల్ ఉన్నతాధికారులు కార్మికులందరికీ ఇబ్బందులకు గురిచేస్తూ రోజుకు నాలుగు సార్లు థమ్ వేసే విధానాన్ని పెట్టి కార్మికుల గోసపుచ్చుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. పాత కార్మికులకు పెరిగినట్లే రూ.16,600 లను 452 మంది కార్మికులకు కూడా వర్తింప చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జీవో నెంబర్ 60 నీ అమలు చేయకుండా కార్మికుల పొట్టలు కొడుతున్నారని మండిపడ్డారు. రోజుకి నాలుగుసార్లు వేలిముద్రలు వేయాలని రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వరంగల్ కార్పొరేషన్‌లో అమలు చేయడం సరికాదని విమర్శించారు. వెంటనే రద్దుచేయాలని లేనట్ల యితే కార్మికులను సమీకరించి పోరాటాలు చేయా ల్సి వస్తుందని హెచ్చరించారు.

అదేవిధంగా శాని టేషన్ పని కోసం తీసుకున్న 450మంది కార్మికులను ప్రజా ప్రతినిధుల ఇండ్లలో కొంతమంది, ఆఫీసర్ల ఇండ్లలో కొంత మంది పని చేయిస్తూ, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూళ్లకు మరి కొంతమందిని సానిటరీ ఇన్సెక్టర్ ల కనుసన్నల్లోనే కొంతమంది ఉటూ పని చేయకుండా ఉండడానికి కారణమని, సానిటరీ ఇన్సెక్టర్లు తమ పరిధిలో ఉన్న డివిజన్లను గ్రౌండ్ లెవెల్‌లోపర్యవేక్షించకుండా నిరక్ష్యంగా వ్యవహరించడం వల్లనే, నిజాయితీగా పని చేసే కార్మికులకు కూడా చెడ్డపేరు వస్తుందని, అసలు సమస్యకు కారణమైన సానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను వదిలేసి, కార్మికులను బలిచేయడం అంటే, పిచ్చు కపై బ్రహ్మాస్త్రాన్ని ఉపయోగించడమేనని అన్నారు.

నవోదయలో విద్యార్థుల సృజనాత్మకతకు ప్రేరణ పోటీలు



నవతెలంగాణ-వరంగల్

జనగామ, వరంగల్ జిల్లాల స్థాయిప్రేరణ ఉత్సవ్ పోటీలు బుధవారం జవహర్ నవోదయ విద్యాలయ, వరంగల్‌లో నిర్వహించారు. ప్రారంభ సమావేశంలో పర్యవేక్షకులుగా వ్యవహరించిన జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి బొమ్మనబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని అంత ర్గత సజనాత్మకతకు ప్రేరణ కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. అలాగే కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించిన వరంగల్ విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి మాలోతు సారయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో విభిన్న బారతీయ సాంస్కృతిక వికాస అభివద్ధికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందని అన్నారు. కార్య క్రమ నోడల్ అధికారిగా జవహర్ నవోదయ పాఠ శాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ హీరాలాల్ వ్యవహరించారు. రెండు జిల్లాల్లోని పాఠశాలల స్థాయి ప్రేరణ ఉత్సవ్ లో మొదటిస్థానంలో నిలిచిన ఒకబాలిక, ఒక బాలుడు ఈ పోటీలలో పాల్గొన్నారు. జనగాం జిల్లాకు చెందిన 88పాఠశాలల నుండి మొత్తం 172 విద్యార్థులు, వరంగల్ జిల్లాకు చెందిన 122 పాఠశాలల నుండి 243 మంది విద్యార్థులు వివిధ విభాగాలలో పాల్గొన్నారు.

ఈ కార్యక్ర మంలో వ్యాసరచన, డ్రాయింగ్, పాటలు, పద్యాలరచన, కార్టూన్స్ గీయడం విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతి జిల్లా నుండి ఉత్తమ ప్రదర్శనఇచ్చిన 15 మంది బాలికలను,15 మంది బాలురను మొదట ఎంపిక చేశారు. వారిని వికసిత భారత్, దేశంపట్ల నా వైఖరి అనే అంశాల పై రెండు ప్యానళ్ల న్యాయ నిర్ణేతలు ముఖాముఖి నిర్వహించి ప్రతి జిల్లా నుండి ఒక బాలికను, బాలుడిని ఎంపిక చేస్తారు. వీరికి మనప్రధాని నరేంద్రమోడి ప్రాథమిక విద్యఅభ్యసించిన గుజరాత్‌లోని వాద్‌నగర్‌లో వారం రోజుల పాటు రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ అందిస్తారు.ఆశిక్షణలో భారతీయ సంస్కృతి, చారిత్రక వారసత్వం, వికసిత భారత్ ఏ2047, భారతీయకళలు, భారతీయ శాస్త్రవేత్తలు, భారత స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసేవకులు, భారత సాంకేతిక అభివృద్ధి గూర్చి విస్తృతంగా అవగాహన కల్పిస్తారు. అలాగే వీరికి గుజ రాత్ లోని చారిత్రక ప్రదేశాల సందర్శనకు క్షేత్ర పర్యటన ఏర్పాటు కూడా చేస్తారు. వివిధ రాష్ట్రా ల్లోని 10 జిల్లాల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యా ర్థులను ఒక బ్యాచ్ గా చేసి ఈ ప్రేరణ కార్యక్రమం శిక్షణ అందిస్తారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు సుధీర్, రామలిం గయ్య,అనురాధ, న్యాయనిర్ణేతల ప్యానల్‌లో అనిత, వెంకటేశ్వర్లు, భవాని, కృష్ణవేణి, చక్రవర్తుల శ్రీనివాస్, అశోక్, మాధవి, ప్రభ సభ్యులుగా వ్యవహరించారు.

గుడిసెవాసులకు ప్రభుత్వం వెంటనే ఇంటిస్థలాలు ఇవ్వాలి

- సీపీఎం నాయకుడు అక్కెనపల్లి యాదగిరి



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ పరిధిలోని పైడిపల్లి, కొత్తపేట, ఎస్సారెస్పీ కాలువ సమీపంలోని ప్రభుత్వ భూమిలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఎం నాయకుడు అక్కెనపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో స్టాలిన్‌నగర్ గుడిసెవాసులు వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ వరంగల్ వ్యవసాయ మార్కెట్ పై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు, సొంత ఇల్లు లేని నిరుపేదలు రెండేళ్ల క్రితం స్టాలిన్‌నగర్ పేరుతో గుడిసెలు వేసుకుంటూ జీవిస్తున్నారని కానీ శనివారం తెల్లవారుజామున ఎలాంటిముందస్తు హెచ్చరికలు లేకుండా పేదలఇళ్లను నేలమట్టం చేశారని ఆవేదన చేశారు. ఇప్పటికైనా ఎస్సారెస్పీ ప్రభుత్వ భూముల్లో పేదలకు నివాసస్థలాలు ఇచ్చి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్టాలిన్‌నగర్ నాయకులు రవిరాకుల ప్రసంగి, జన్ను ప్రవీణ్, జన్ను చిట్టి, సుస్మిత, శ్రీనివాస్, రవి, నాగరాజు, మల్లికార్జున్, రాజు, శంకర చారి, అరుణ, అనిత, రాజయ్య, రమేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర



నవతెలంగాణ-నెక్కొండ

రైతులకు అందుబాటులో మద్దతు ధర చెల్లించేందుకు ప్ర భుత్వం తరఫున ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని నెక్కొండ మార్కెట్ కార్యదర్శి కృష్ణమీనన్‌రావు అన్నారు. రైతులు పండించిన పంటలు ప్ర భుత్వం నేరుగా గ్రామాల్లోనే రైతులకు అందుబాటులో తీసుకొచ్చి కొను గోలు చేయాలనే ఉద్దేశంతో నెక్కొండ సొసైటీఆధ్వర్యంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ యార్డుతో పాటు పెద్దకోరుపోలు, చిన్నకొరుపోలు,నాగారం, దీక్షకుంట, గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రా రంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కార్యదర్శి కృష్ణమీనన్, నెక్కొండ సొసైటి సీఈవో మోడెం సురేష్, ఏఈఓ వసంతలు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి శ్రమను దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వం సొసైటిల ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, రైతన్నలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఖర్చును, శ్రమను తగ్గించుకోవాలన్నారు. రైతన్నలు ముందుచూపుగా పండించిన పంటను తాలు, మట్టి లేకుండా చూసుకోవాలని లేనియెడల మిల్లర్లు కటింగ్ చేస్తారని దీంతో రైతు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందుకోసమే రైతులకు ఒకరోజు అవగాహన జిల్లాస్థాయి అధికారులతో మార్కెట్ యార్డులో కల్పించామన్నారు. కార్యక్రమంలో రైతులు, ఆయా గ్రామాల ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.



పర్వతగిరి : మండలంలోని గోపనపల్లి లో బుధవారం చౌటపల్లి సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈఓ వెంకటయ్య మాట్లాడుతూ దళారుల చేతిలో రైతులు మోసపోకుండా తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర పొందడం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా సంపూర్ణ మద్దతు ధర లభిస్తుందని అన్నారు. అందుకోసం రైతులు పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమలో ఇంచార్జీ మహేందర్, రైతులు నాంపెల్లి అశోక్, వర్ధేళ్లి వీరాస్వామి, నాంపెల్లి, సురేందర్, సంపత్,అన్నయ్య, హమాలీ సంఘం అధ్యక్షుడు మంద దేవేందర్, ఉపాధ్యక్షుడు మిట్టపెల్లి మహేష్, యాకయ్య,జన్ను రాజు, బోయిని ఐలయ్య,చేరాలు తదితరులు పాల్గొన్నారు.



ఖానాపురం : రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన యాసంగి వరి ధాన్యం అమ్మకానికి దళారులను నమ్ముకుని మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం విక్రయించుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సీఈవో ఆంజనేయులు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతులకు వరి ధాన్యం అమ్మకానికి అందుబాటులో ఉండేటట్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ రైతులు ధాన్యంలో తాలు, పదను లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. ధాన్యంకొనుగోలు కేంద్రాలలో అన్నదాతలు సహకరించి ధాన్యం అమ్మకాలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రాజ్ కుమార్, సంధ్య, నాగరాణి, సిబ్బంది రాజు, వెంకటేశ్వర్లు, వినయ్, అశోక్, కొమురయ్య, భీమయ్య, సర్వర్, తదితర రైతులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ లో రాత్రి 300 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకుని పర్వత గిరి పోలీసులకు అప్పగించారు. ఈ బియ్యం నెక్కొండ మండల కేంద్రంలోని ఓ రైస్ మిల్ నుంచి తరలిస్తుండగా అన్నారం షరీఫ్ వద్ద పక్కా సమాచారం మేరకు (టీఎస్07 యూబి 7929) లారీని అదుపులోకి తీసుకున్న పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.

ఆర్ట్స్అండ్ సైన్స్ కళాశాలలో బుద్ధ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్అండ్సైన్స్ కళాశాలలోని సెంట్రల్ లైబ్రరీ ముందు బుద్ధ విగ్రహం ఏర్పాటుకు బుధవారం కేయూ వైస్ ఛాన్స్లర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటు వారి ఔన్నత్యాన్ని చాటిచెప్పే విధంగా ఉంటుందన్నారు. చరిత్రలో నిలిచిపోయిన మహా వ్యక్తుల ఆదర్శాలను నేటి యువతరానికి తెలియజేయడానికి విగ్రహాల ఏర్పాటు ఎంతగానో ఉపయోగపడుతుందని, విగ్రహాన్ని చూడగానే వ్యక్తిలో ఔన్నత్యం మార్పు చోటు చేసుకునే విధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ పి మల్లారెడ్డి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ ఈ విగ్రహ దాత ఆర్ట్స్అండ్సైన్స్ కళాశాలలో తెలుగు విభాగంలో పార్ట్ టైం అధ్యాపకుడిగా పనిచేస్తున్నారని, బుద్ధ విగ్రహ ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయానికి ప్రతి ఒక్కరు అభినందించాలన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో వీసీ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్ల రమేష్, కేయూ అభివృద్ధి అధికారి ప్రొఫెసర్ వాసుదేవ రెడ్డి, బుద్ధ విగ్రహ దాత డాక్టర్ ప్రవీణ్ ,కళాశాల అధ్యాపకులు, బోధ నేతల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సరఫరా సక్రమంగా జరగాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



నవతెలంగాణ-హనుమకొండ

వేసవి కాలం దృష్ట్యా నగరంలో త్రాగునీటి సరఫరా సక్రమంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్నిజిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో తాగునీరు, ధాన్యం కొనుగోళ్లు, పాఠశాలల్లో మరమ్మతులు, వేసవి కాలం దష్ట్యా వడగాలుల నుండి రక్షణ చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రతిఇంటికి తాగునీరు అందేవిధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. తాగునీటి సరఫరాలో ఏ సమస్య తలెత్తినా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి పైపులైన్లు లీకేజీలు ఉన్నట్లయితే మరమ్మతులు చేపట్టాలన్నారు. వేసవి ముగిసే నాటికి కూడా ఎక్కడ కూడ తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని సిఎస్ అన్నారు. ధాన్యం కొనుగోలులో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.

గన్నీ సంచులను ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా సిఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేసేవిధంగా కషి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ఆధ్వర్యంలో పాఠశాలల్లో వెంటనే చేపట్టే మరమ్మతు పనులను గుర్తించి పనులను తక్షణమే ప్రారంభించాలన్నారు.పాఠశాలల్లో చేపట్టే పనులు నాణ్యంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి దష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్ల ను అందుబాటులో ఉంచాలని అన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మనఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు పాఠశాలల్లో చేపట్టిన పనులు ఏయే దశలకు చేరుకున్నాయి, వాటికి సంబంధించిన బిల్లుల చెల్లింపు, ఇంకా చేపట్టాల్సిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సిఎస్ దృష్టికి తీసుకెళ్లారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్మాట్లాడుతూ జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలల వివరాలను తీసుకోవాలని, మన ఊరు మనబడి కార్యక్రమంలో ఏవైనా అసంపూర్తి పనులు మిగిలి ఉంటే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్డిఓ నాగపద్మజ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, జిల్లా మేనేజర్ మహేందర్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, సిపిఓ సత్యనారాయణరెడ్డి, మిషన్ భగీరథ ఈఈ రామాంజనేయులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, డిసివో నాగేశ్వర్ రావు, మెప్మా పీడీ భద్రు నాయక్, జీడబ్ల్యుఎంసి ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈ రాజయ్య, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, ఆర్ అండ్ బి డీఈ గౌస్, కుడా, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

5కె రన్‌ను విజయవంతం చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

ఓటరు చైతన్యంపై 16న నిర్వహించే 5కె రన్ ను విద్యార్థులు,యువత, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో 5కె రన్ కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, గ్రేటర్వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, జిల్లా యువజన, క్రీడల అధికారి అశోక్ కుమార్, ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తప్పకుండా ఓటు కలిగిన ప్రతి ఓటరూ ఓటువేసేవిధంగా చైతన్యం తీసుకువచ్చేందుకే 5కె రన్ ను 16న ఉదయం 6 గంటలకు హనుమకొండ జెఎన్ స్టేడియం నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5కె రన్ ను విజయవంతం చేయాలని కోరారు.

మైనార్టీ అభ్యర్థులకు గ్రూప్-1 ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సుబేదారి

మైనారిటీ అభ్యర్థులకు గ్రూప్-1 ఉచితశిక్షణ అందిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి మేన శ్రీను తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో మైనారిటీ సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా నుండి అర్హులైన 100 మంది మైనార్టీ అభ్యర్థుల నుండి గ్రూప్-1 సర్వీసెస్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఏప్రిల్ 22 వరకు దరఖాస్తు గడువును పొడిగించినట్లు తెలిపారు. 45 రోజులు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ద్వారా ఉచితశిక్షణ అందిస్తామన్నారు.ఈ నెల28 న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తామని అని తెలిపారు. వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయం, హనుమకొండ జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ 2వ ఫ్లోర్ ఎస్ 9, సుబేదారి, హనుమకొండలో సంప్రదించాలన్నారు. వివరాలకు 7330990322 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఉగాది క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

త్రైత సిద్ధాంత కాలసూచిక మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఆచార్యప్రబోదానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ, యుగాది కాల సూచికలు రాష్ట్ర రవాణాశాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండలం వాళ్లభాపురాం శివాలయం అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి, శివా, వెంకట్, రేవతి,రాణి,కల్పనా, క్షేత్రజ్ఞ, సుమన్, కళ్యాణి పాల్గొన్నారు.

నేడే ఈదుల్ ఫితర్ రంజాన్



నవతెలంగాణ-ఆత్మకూరు

నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రేమను పంచాలని.. స్వార్థాన్ని వీడాలని తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి పిలుపునిచ్చారు. పవిత్ర రమజాన్ ఈదుల్ ఫితర్ సందర్భంగా ముస్లిం సమాజాన్ని ఉద్దేశించి శాంతి సందేశాన్ని ఇచ్చారు. గురువారం ఈదుల్ ఫితర్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఆహ్లాదకర వాతావరణం లో సంతోషంగా జరుపుకోవాలని కోరారు. రంజాన్ (ఈద్) పండుగ నమాజ్ ను ఆచరించాలన్నారు. ప్రేమ, పరోపకారం, సామరస్యానికి ప్రతీక అయిన రమజాన్ స్ఫూర్తి నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. మండలంలోని హౌజుబుజుర్గ్ గ్రామ మస్జిద్ ఆబిదా యూసుఫ్ కమిటీ ఆధ్వర్యంలో ఈద్గా లో ఉదయం 8:30 గంటలకు ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ను ఆచరిస్తామని తెలిపారు.

ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అసోసియేషన్ ఆఫ్ కన్సల్టిం గ్ సివిల్ ఇంజనీర్స్ (ఇండియా) వారి ఆధ్వర్యంలో అదాని సిమెం ట్ హార్దిక్‌సాయి సరమిక్స్ సంయు క్తంగా హనుమకొండలోని ఏఆర్ ఫంక్షన్ హాల్‌లో ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. ఏసిఈ సంస్థ చైర్మన్ మహమ్మద్‌హిదాయత్‌అలి మాట్లాడు తూ సమరసానికి ప్రతీక రంజాన్ వేళల్లో ముస్లింలు ఉపవాస దీక్షలు చేయ డం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎర్ర అంబదాస్, అమర్‌నాథ్, సభ్యులు కొంగ మోహన్, వేముల పవన్ కు మార్, కొక్కుల శ్రీనివాస్, గుండు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

నవతెలంగాణ-దామెర

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అధిక స్థానాలను కైవసం చేసుకుని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలన అందిస్తున్నారని తెలుపుతూ అధి కారంలోకి వస్తే 6 గ్యారంటీలను అమలు చేశారని అన్నారు.

రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకులు మృతి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వడ్డేపల్లి ఫారెస్ట్ ఆఫీస్ జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్ద రు వ్యక్తులు మరణించారు. ఈ విషా ద ఘటన బుధవారం తెల్లవారు జా మున జరిగింది. వివరాలలోకి వెళి తే కాజీపేట నుండి హనుమ కొండ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను అదాలత్ నుండి వడ్డేపల్లి వైపు వెళ్తున్న కారు ఎదురు ఎదురుగా ఢీకొని కింద పడిపోయారు. ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరు యువ కుల్లో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మతులను కాజీపేటకు చెందిన సయ్యద్ వహీద్, అష్రఫ్‌లుగా గుర్తించారు. ఈ ఘటనపై సుబేదారి పోలీ సులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైతుల నోట్లో మట్టికొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం : బోయినపల్లి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎలాగూ అధికారంలోకి రామనే ఉద్దేశ్యంతో పీసీసీ అధ్యక్షుడి హోదాలో సీఎం రేవంత్ రెడ్డి అడ్డ గోలు అబద్దాలు చెప్పితీరా ఇప్పుడు అధికారంలోకి వచ్చాక రైతుల నోట్లోమట్టికొడుతున్నారని రైతుల ఉసురు పోసుకుంటున్నారని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలం గోపాల్‌పూర్‌లో ఎండిన పంటలను మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ కలిసి పరిశీలించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ ప్రభుత్వ రైతులపై కక్షగట్టి తెచ్చిన కరువని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రైతుల బ్రతుకులు ఆగమైపోతున్నాయని అన్నారు. సాగు నీళ్లలేక ఎండిన పంటలకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు రూ.25వేల పంటనష్ట పరిహారంతో పాటు యాసంగి వరిపంటకు క్వింటాకు రూ.500ల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ మద్దతు ధర కంటే ఏఒక్క రైతు పంట అమ్ముకోరని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పడానికే కమిటీల పేరుతో కాలయాపన చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు.

అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే డిసెంబర్ 9 నాడు రూ.2లక్షల రుణమాఫీ చేస్తాం రైతులుబ్యాంకులకు వెళ్లి రుణా లు తెచ్చుకోవాలని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు రైతు రుణమాఫీపై ఎందుకు స్పందించడం లేదన్నారు. మాయ మాటలు మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు హామీలను అమలు చేయడం లేదన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగానే ప్రాజెక్టుల్లో నీళ్లు అడుగంటి పంటలు ఎండిపోయాయని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తోందన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో 2013లో సీఎంగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి తుమ్మిడిహట్టి దగ్గర బ్యారేజ్ నిర్మాణం చేయిద్దని అప్పటి మహారాష్ట్ర సీఎం పృథ్వీరాజ్ చౌహాన్ కు లేఖలు రాశారని మహారాష్ట్ర ప్రభుత్వం ఒక్క ఎకరం కూడా భూసేకరణ చేసేది లేదని వారు అప్పుడు మెలిక పెట్టడంతోనే ఆగిపోయిందన్నారు.

గోదావరి నది నుంచి నీళ్లు వధాగా పోతున్న కూడా ప్రభుత్వం దేవాదుల పంప్ లను ఎందుకు నడపడం లేదని విద్యుత్ బిల్లు పేరుతో ప్రభుత్వం రైతుల పొలాలను ఎండబెట్టే కార్యక్రమం చేస్తుందన్నారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో గవర్నర్ విద్యాసాగర్‌రావు, ముఖ్య మంత్రి దేవేంద్ర పడ్నవీస్ వద్దకు వెళ్లి ఒప్పించి భూసేకరణ చేయించి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ నిర్మాణం చేయడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇక నుంచి పోరుబాట తప్పదని.. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాక విడిచి పెట్టేది లేదని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, స్వామి, రాజు, దేవేందర్ రావు, గుండా ప్రతాపరెడ్డి, ఇరువాలా సతీష్, ఎండి మదర్, రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగేభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వేసవికాలం దృష్ట్యా హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా కలెక్టర్ హాజరై ప్రారంభించారు. వేసవికాలం దృష్ట్యా డిఆర్డిఓ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి తాగునీటి సదుపాయాన్ని కల్పించడంపై జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్‌శ్రద్ధాశుక్లా, డిఆర్డిఓ నాగ పద్మజ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గురుద్వార్‌లో దాస్యం ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా అలంకార్‌లోని గురుద్వార్‌లో బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరంలో అన్నికులాలు, మతాల వారికి, సమస్త మానవాళికి శుభం కలగాలని గురుద్వార్‌లో ప్రార్థన చేశారు. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో రాష్ట్ర మైనార్టీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, పులి రజినీకాంత్, డివిజన్ అధ్యక్షులు సదాంత్, ఖలీల్, నాయకులు మాలకుమ్మరి పరుశురాములు, జగన్, అజిత్, గురుద్వార్ ప్రబంధ కమిటీ సభ్యులు హరిసింగ్, దీప్తి సింగ్, ఆజాద్ సింగ్, జిత్తు తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఏడీఈ

నవతెలంగాణ-శాయంపేట

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి తమ విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, ప్రాణ నష్టం సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్పీడీసీఎల్ ఏడిఈ దేవేందర్ నాయక్ అన్నారు. శాయంపేట విద్యుత్ సబ్‌స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బందికి, ఉద్యోగులకు విధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, విద్యుత్ ప్రమాదాల గురించి ఆయన వివరించారు. అనంతరం విద్యుత్ సిబ్బందితో భద్రత, సురక్షిత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్, లైన్‌మెన్ సంతోష్, జేఎల్ఎం విష్ణు, సబ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని దండేపల్లిలో ఇటీవలే మరణించిన గడ్డం రాజమౌళి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి గడ్డం రాజమౌళి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రాజమౌళి కుటుంబానికి 50 కిలోల బియ్యం, రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గొలిపెల్లి సంపత్, గడ్డం విష్ణువర్ధన్, పప్పుల గంగాధర్, కటుకూరి శ్రీనివాస్, కటుకూరి బాబు, కటుకూరి రవి, జజాల మొగిలి, పానుగంటి బొందిరెడ్డి, గొట్టే శంకర నారాయణ ఉన్నారు.

తాగునీటి కటకటా.. - నెహ్రూనగర్‌లో రోడ్డెక్కిన మహిళలు



నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలోని పలు వార్డుల్లో త్రాగు నీటి ఎద్దడి మొదలైంది..కొద్ది రోజులుగా కుళాయి నీటి సరఫరా నిలిచిపోవడంతో మహిళలు రోడ్డెక్కి నిరసన తెలిపారు. పట్టణంలోని కాకతీయ కళాశాల ప్రాంతంలోని 8 వార్డులోని పట్టణ ప్రకృతి వనం ఎదురుగా ఉన్న నెహ్రూ నగర్ లో నీటి ఘోస కాలనీ వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. లక్షలు వెచ్చించి నూతన భవనాలు నిర్మించుకుని వాటికి అనుమతులు తీసుకున్నప్పటికీ మునిసిపాలిటీ అధికారులు కనీసం తాగునీరు అందించడంలో విఫలమయ్యారు. మిషన్‌భగీరథ పైపులు చాపి నిర్లక్ష్యంగా వదిలేశారు. మూడేళ్లు గడుస్తున్నా తాగునీరు రాక గోస పడుతున్నారు. బిందెలతో రోడ్డుపై మహిళల నిరసన మున్సిపాలిటీ పైపులేని వేసి తాగునీరు అందించాలని, మిషన్ భగీరథ పైపులకు కనెక్షన్లు ఇచ్చి నీటి గోస తీర్చాలని కోరుతూ నెహ్రూనగర్ చెందిన పలువురు మహిళలు బుధవారం రోడ్డెక్కారు. బిందెలు బకెట్లతో రోడ్ పై బైఠాయించి నిరసన తెలిపారు. వేసవికాలం నీరు లేక ఇబ్బంది పడుతున్నామని, అధికారులు స్పందించి తాగునీటి కొరత తీర్చాలని కోరారు. నల్ల కలెక్షన్లు ఇవ్వాలని, కులాయి నీరు రావాలని నినాదాలు చేశారు. అధికారులు స్పందించిన పక్షంలో ఆందోళన మరింత ఉదతం చేస్తామని హెచ్చరించారు. కాలనీ వాసులు శ్రీదేవి, సునీత, పద్మ, రమ్య, అన్నపూర్ణ, రమ, మౌనిక, లలిత, వెంకటమ్మ, సక్కుబాయ్, రాధ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనల పట్ల డ్రైవర్లకు కౌన్సిలింగ్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ట్రాఫిక్ నిబంధనలపై ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ పోలీ సులు కౌన్సిలింగ్ బుధవారం నిర్వహించారు. మడికొండ, ధర్మసాగర్, సోమిడి, హనుమకొండ, కాజీపేట రైల్వే స్టేషన్ కి చెందిన ఆటో యూనియన్ లీడర్స్, ఆటో డ్రైవర్స్‌కు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చి కౌన్సిలింగ్ లో ట్రాఫిక్ నిబంధనలు, అతివేగంగా ఆటో నడపడం వల్ల జరుగు ప్రమాదాలు, ప్రజలకు కలుగుతున్న ఇబ్బందుల గురించి ఆటో డ్రైవర్స్ కు కౌన్సిలింగ్ ఇచ్చి ఆటోలకు సంబంధించిన డాక్యుమెంట్స్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ సీఐ పి.నాగబాబు, ఎస్ఐ ఉమాకాంత్, ఆర్ఎస్ఐ నాగరాజులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

విద్యుత్ కార్మికులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ భద్రత నియమాలు పాటించాలని విద్యుత్ శాఖ పరకాల ఏడిఈ దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో కార్మికులతో భద్రతా పట్ల అవగాహన కల్పించారు. అనంతరం కార్మికుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రవికుమార్, లైన్‌మెన్‌లు కార్మికులు పాల్గొన్నారు.

నేడు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సదస్సు

- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-హన్మకొండ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మరియు దేశంలో మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి తెలిపారు. హనుమకొండ నక్కలగుట్టలోని హరితహోటల్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభమవు తుందని ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-శాయంపేట

మత సమరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మజీన మసీదులో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. ముందుగా మత గురువు అబ్దుల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చల్లా చక్రపాణి, మాజీ ఎంపీటీసీ లు నిమ్మల రమేష్, కొమ్ముల భా స్కర్, నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, మార్కండేయ, రవి, సుద ర్శన్, రాజు, రాజేందర్, కట్టయ్య, శ్రీనివాస్, రవిపాల్, ముస్లిం సోదరులు ఎండి రాజ్ మహమ్మద్, అంకుశావళి, రఫీ, కరీం, సర్వర్, కమ్రుద్దీన్, అజిముద్దీన్ పాల్గొన్నారు.

ఆత్మకూరులో పోలీస్ కవాతు



నవతెలంగాణ-ఆత్మకూరు

పార్లమెంటు ఎన్నికలను సందర్భంగా ఆర్మీ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు గ్రామం అంతా కవాతు నిర్వహించారు. బుధవారం సాయంత్రం ఆత్మకూరు సిఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జాతీయ రహదారి తో పాటు ప్రధాన కూడళ్లలో ఆర్మీ పోలీసులు స్పెషల్ పార్టీ పోలీసులు సివిల్ పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నారు.ఎవరైనా మద్యం డబ్బును తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.నిత్యం గ్రామాలలో పోలీసు పెట్రోలింగ్ నిర్వహించడంతోపాటు ముమ్మర తనిఖీలను నిర్వహిస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఓటర్లు ప్రశాంతంగా ఓటుహక్కును వినియోగించుకునే విధంగా శాంతిభద్రతకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూస్తామన్నారు. ఈ పోలీస్ కవాతు లో ఎస్సై రాజేష్ రెడ్డి, స్పెషల్ పార్టీ పోలీసులు, సివిల్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

వరి పంటకు రూ.500 బోనస్ ప్రకటించాలి

నవతెలంగాణ-శాయంపేట

రైతుల పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు 500 బోనస్ ప్రకటించాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకష్ణ బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో రైతులే రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని రామకృష్ణ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జనగామ
గురువారం | ఏప్రిల్ 11, 2024 | www.navatelangana.com

గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలి

అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్



నవతెలంగాణ-లింగాలఘనపురం

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగుల కొరత లేకుండా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్ ఆదేశించారు. బుధవారం మండలం లోని నెల్లుట్ల, పటేల్ గూడెం, కుందారం, చీటూరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు. గన్ని బ్యాగులు వెంటనే కొనుగోలు కేంద్రాలకు సరఫరా అయ్యేలా చూడాలని అధికారులకు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆయనవెంట సివిల్ సప్లై డీఎం ప్రసాద్, డీఎస్ఓ రోజా రాణి, డీఎం సివిల్ సప్లై, డీటీ శ్రీనివాస్ ఏపీఎం శంకరయ్య సీసీలు శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, మల్లేశం కొనుగోలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు సహకరించాలి



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు వివిధ రాజకీయ పార్టీలు సహకరించాలని అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) రోహిత్ సింగ్ అన్నారు. బుధవారం పాలకుర్తి తాసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రాజకీయ పార్టీలు ఘర్షణ వాతావరణం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకు సహకరించాలని అన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వయోజనులకు వారి ఇంటి వద్దనే బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తామని అన్నారు. ఈనెల 22 తర్వాత అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే మే 3తేదీ వరకు వారికి బ్యాలెట్ ఓటింగు పేపర్ అందజేస్తామని తెలిపారు. సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ముందస్తుగా 'సువిధ' లో దరఖాస్తు చేసుకుంటే పర్మిషన్ ఇస్తామని అన్నారు. ఓటును సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సమావేశంలో తాసిల్దార్ టి. వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరి భార్గవ్, గోనె మహేందర్, నల మాస రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, పాము శ్రీనివాస్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు చిట్యాల సోమన్న, బీజేపీ మండల అధ్యక్షులు దుంపల సంపత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ తాత్వికత సమాజానికి అవసరం



డాక్టర్ కట్టగాని రవీందర్

నవతెలంగాణ - ములుగు

అంబేద్కర్ తాత్వికత నేటి సమాజానికి అవసరమని డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర పూర్వ ఆచార్యులు డాక్టర్ కట్టగాని రవీందర్ అన్నారు. ఏప్రిల్ 14 డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బుధవారం ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ సిద్ధాంతాలు, తాత్వికత సమకాలీన సమాజంలో వాటి ఆవశ్యకత అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) యూనిట్ 1,2 ఆధ్వర్యంలో నిర్వహించి కార్యశాలకు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె మల్లేశం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి, ప్రధాన వక్తగా కట్టగాని రవీందర్ హాజరై ప్రసంగించారు. మహిళల సమానత్వం కోసం అంబేద్కర్ పరితపించారని, ఆయన బోధనలు నేటికీ అవసరమేనని తెలిపారు. ప్రధానాచార్యులు మల్లేశం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను రాజ్యాంగ రిజర్వేషన్ లకు మాత్రమే పరిమితం చేయరాదని అన్నారు. కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ 1 సమన్వయకర్త బి యుగంధర్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ -2 సమన్వయకర్త డా.డి. సమ్మయ్య కళాశాల అకడిమిక్ కో ఆర్డినేటర్ ఎం. వెంకన్న అధ్యాపకులు డాక్‌రట పి. నాగమణి, డాక్టర్ జి. మహేందర్, డాక్టర్ పి.విజిత, డాక్టర్ ఉదయశ్రీ, డాక్టర్ ఎండి యాకూబ్, డాక్టర్ శంకర్, శ్రీనివాస్, మౌలానా, రమేశ్, బోధనేతర సిబ్బంది ఐలయ్య, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబట్‌పల్లి అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహాదేవపూర్

14 న జరిగే అంబేద్కర్ జయంతిని పండుగ వాతావరణంలో జరుపుకోవడానికి బుధవారం ఉత్సవ కమిటీ జయశంకర్ జిల్లా భూపాలపల్లి మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలో అన్ని కులా సంఘాల అధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పత్తి మల్లేష్, అధ్యక్షులుగా చెర్ల శంకర్, ఉపాధ్యక్షుడుగా గుగ్గిళ్ళ సంజీవ్ ప్రధాన కార్యదర్శిగా గోల్కొండ మల్లయ్య ను అధికార ప్రతినిధిగా తాళ్ళపల్లి సంతోష్, కార్యదర్శిగా పల్లె సంతోషం, సహాయ కార్యదర్శిగా పత్తి మల్లేష్, సంయుక్త కార్యదర్శిగా రాసపెల్లి లక్ష్మణ్‌ను ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా దళిత నాయకులు పత్తి మల్లేష్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలని కోరారు.

జిల్లెల్ల మల్లేష్ యాదవ్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-మహాదేవపూర్

కాటారం మండల కేంద్రానికి చెందిన జిల్లెల్ల మల్లేష్ యాదవ్ అనారోగ్యంతో బుధవారం మరణించాడు. అంత్యక్రియల్లో బీఎస్పీ రాష్ట్ర నాయకులు, సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి-సుజాత పాల్గొని ఆయన పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

'వరంగల్‌లో బీజేపీ జెండా ఎగురవేస్తాం'

నవతెలంగాణ-కొడకండ్ల

వరంగల్ గడ్డ పై బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. బీజేపీ కొడకండ్ల పాలకుర్తి దేవరుప్పల మండలాల పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఉన్నత స్థాయి నాయకుల సమావేశం కొడకండ్ల మండల కేంద్రంలోని మార్కండేయ ఫంక్షన్ లో నిర్వహించారు. అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమన్ అధ్యక్షతన వహించగా ఆరూరి రమేష్ గారు హాజరై మాటాడారు. నేడు రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందాయంటే నరేంద్ర మోడీ ఇచ్చిన నిధుల ద్వారానే అన్నారు. ఆర్టికల్ 370 రద్దు అయోధ్యలో రామ్ మందిర్ నిర్మాణం, త్రిబుల్ తలాక్ చట్టం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం అనేకమైన చారిత్రకమైన నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. ఈసారి 400 ఎంపీ సీట్లు లక్ష్యంగా ప్రధాని మోడీ పెట్టుకున్నారని, రానున్న రోజులలో ప్రతి కార్యకర్త పోలింగ్ స్థాయిలో ప్రచారం నిర్వహించి వరంగల్ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, డాక్టర్ టి రాజేశ్వరరావు, వన్నాల శ్రీరాములు జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ కుమార్ స్వామి, రాష్ట్ర నాయకులు రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శివరాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి సోమన్న, జిల్లా అధికార ప్రతినిధి చింత సజన్ , మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్, దేవరుప్పల మండల అధ్యక్షులు సత్తయ్య పాలకుర్తి మండల అధ్యక్షులు దుంపల సంపత్ జిల్లా నాయకులు శ్రీకాంత్ నవీన్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇందిర
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ఎంపీ అభ్యర్థి కడియం కావ్య



నవతెలంగాణ-లింగాలఘణపురం

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేద్దామని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇందిరా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, అభ్యర్థి కడియం కావ్య అన్నారు బుధవారం మండలంలోని నెల్లుట్ల గ్రామ సమీపంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ పరిధి లింగాల ఘనపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నాడు స్థానిక ఎమ్మెల్యే ఎన్నికలలో ఏ విధంగా అయితే కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారో ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని ఆదరించాలన్నారు. 10 సంవత్సరాలుగా జెండా మూసి ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే పార్టీలో చేరడం ద్వారా వారి కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే శ్రీహరి కూతురుకు పార్లమెంట్ టికెట్ ఇచ్చిందని, సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. దేశవ్యాప్తంగా ఐదు గ్యారంటీల అమలుకు సోనియాగాంధీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. కార్యకర్తలు ఆత్మ సైన్యం కల్పిస్తే భారీ మెజార్టీతో గెలిపిస్తామని యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దిలీప్ రెడ్డి అన్నారు. నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మధ్యలో వదిలేసి పోయిన' నాయకులు పదేళ్ల నుండి పార్టీ జెండా మోస్తూ నిండు కష్టాలు పడి అధికారంలోకి వస్తే నేడు మళ్ళీ ఆ నాయకులు పార్టీలో చేరుతున్నారన్నారు. పది సంవత్సరాలు నుండి పార్టీలో పనిచేసిన కార్యకర్తలకు భరోసా కల్పించాలని కోరారు బీఆర్ఎస్ నుండి పీఎసిఎస్ చైర్మన్ శ్రీశైలం నెల్లూరులో మాజీ సర్పంచ్ సరూప రాణి భూపాల్ రెడ్డి శ్రీవాణి, జెడ్పిటిసి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల ఇన్‌చార్జి సదానందం మండల అధ్యక్షుడు శివకుమార్, జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, బిట్ల బాబు, ధర్మ అశోక్, మండల నాయకులు మూర్తి రాజు, అశోక్, రమేష్, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం



నవతెలంగాణ-జనగామ

ఎన్నికల ముందు అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం విమర్శించారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని జనగామ నియోజకవర్గం టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులతో జనగామ పట్టణ సమీపంలోని చామర్రేట ఉషోదయ ఫం క్షన్ హాల్ లో పార్లమెంట్ ఎన్నికల ప్రచార సమావేశాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం, ఎమ్మెల్సీ హెగ్గే మల్లేశం, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్యే మూర్తి రెడ్డి యాదగిరి రెడ్డి జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులతో నిర్వహించనున్న పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి గెలుపు పై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ బీఆర్ఎస్ నేత కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అబద్ధాలు, అమలు సాధ్యం కానీ హామీలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. తాను ఎప్పటికీ ప్రజల్లో ఉంటానని తాను ఆశీర్వదించే గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో కరువు తాండవిస్తుందన్నారు. సాగునీరు లేక పొలాలు ఎండిపోయి రైతులు రందిలో ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కరువు తీసుకువచ్చింది అన్నారు. దేవాదుల ద్వారా నీటిని ఎత్తిపోసి చెరువులు కుంటలు నింపవలసిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందన్నారు. దీంతో నీళ్లందట రైతుల పంటలు ఎన్ని పోయాయన్నారు. గొల్ల కురుమలకు గొర్లు, బెస్తలకు చేప పిల్లలు, చేనేత కార్మికులకు చేయూత కరువైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు టికెట్లు అమ్ముకుంటుందని ఆరోపించారు. డబ్బులు పెట్టి టికెట్లు పొందిన అభ్యర్థులు గెలిస్తే అభివద్ధి జరగదు అన్నారు. కెసిఆర్ సామాజిక న్యాయం చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల టిక్కెట్లు కెసిఆర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సమన్యాయం చేశారన్నారు. తమను గెలిపించి ఢిల్లీకి పంపితే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలతోనే తమ గెలుపు సాధ్యమవుతుందన్నారు. ప్రజల్లోకి వెళ్లి పది సంవత్సరాల అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నీళ్లందకా పొలాలు ఎండిపోయి రైతులు దుఃఖిస్తున్నారన్నారు. ప్రాజెక్టుల్లో నీళ్లు నింపకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కరువు తెచ్చిందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్న రుణమాఫీ, రైతు బీమా, రైతు బంధు, ఇవ్వకపో వడమే కాకుండా కరెంటు కోతలు వచ్చాయన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఎమ్మెల్సీ హెగ్గే మల్లేశం మాట్లా డుతూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గె లుపు కోసం ఆ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పి లుపునిచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం పని చేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు ఎర్రి రమణారెడ్డి, మున్సి పల్ చైర్‌పర్సన్ పి జమున, జెడ్పీ చైర్‌పర్సన్ భాగ్య లక్ష్మి, నాయకులు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు జెడ్పి టిసిలు గాడి పెళ్లి ప్రేమలతా రెడ్డి, సిద్ధి లింగం బద్ధి పాడు కష్టారెడ్డి గద్దల నర్సింగరావు, బండ పద్మ యాదగిరిరెడ్డి, నాగరాజు, ఇమ్మడి శ్రీనివా సరెడ్డి, మేకల కలింగ రాజు, తిప్పారపు విజయ్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్



మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

రంజాన్ పండుగ మత సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతత్వానికి ప్రతీక అని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క పేర్కొన్నారు. బుధవారం సీతక్క రాష్ట్రంలోని, ములుగు జిల్లాలోని ముస్లిం లందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళి సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

మహాదేవపూర్ మండలకేంద్రంలో ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో మంగళవారం రాత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెన్నపరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహాదేవపూర్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వామన్ రావు జిల్లా కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గుడాల శ్రీను కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేకుర్తి శంకర్, వార్డ్ మెంబెర్ ఉష్మాన్ సీనియర్ నాయకులు శంశీర్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

వడదెబ్బపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి



నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

వచ్చే విద్యా సంవత్సరం లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల పనులను పూర్తిచేయాలని బుధవారం హైదరాబాద్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. తాగునీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతులు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, ధాన్యం కొనుగోళ్లు, సీఎంఆర్, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు అందించే వనరులను గుర్తించి ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే పూర్తిచేయాలన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీటి సరఫరా చేయాలన్నారు. సిఎంఆర్ రోజువారీ లక్ష్యాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన మౌలిక వసతుల పనులు వచ్చే విద్యా సంవత్సరం లోపు పూర్తవ్వాలని, జిల్లాలోని (273) పాఠశాలలకు సంబంధించి గుర్తించిన పనుల మోడల్ స్కూల్ ప్లాన్ లను, బడ్జెట్ అంచనా వ్యయానికి సంబంధించిన వివరాలను మూడు రోజుల్లోగా అందించాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పీహెచ్‌సీ కేంద్రాలు, సబ్ సెంటర్‌లలో ఔషధ నిల్వలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పీ సీఈఓ, ఇంఛార్జి డిపిఓ అనిల్ కుమార్, డిసిఎస్ఓ రోజా రాణి, డిఎఓ వినోద్ కుమార్, డీఆర్డీఏ మొగులప్ప, డిఎం సివిల్ సప్లై ప్రసాద్, డిఎంహెచ్ఓ హరీష్ రాజ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చికెన్ రేట్ @ రూ.300 ?

- ఉత్పత్తి లేక పెరుగుతున్న ధరలు
- ఉష్ణోగ్రతల కారణంగా పెంపకానికి వెనుకంజ



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రస్తుతం చికెన్‌కు ఉన్న డిమాండ్‌కు తగిన విధంగా కోళ్ల ఉత్పత్తి జరగడం లేదు. మార్కెట్‌లో వ్యాపారుల నుంచి ఆర్డర్‌లు పెరగడంతో అందుకు అనుగుణంగా ఉత్పత్తులు లేకపోవడంతో కంపెనీలు రేట్లు పెంచుతున్నాయి. పరిశ్రమల వద్ద లైవ్ బర్డ్ ధర పెరగడంతో దాని ప్రభావం చికెన్ ధరపై పడుతోంది.నెల రోజుల క్రితం తెలంగాణ కుంభమేళాగా జరిగిన మేడారం జాతరలో కోళ్ళ, చికెన్ ధరలు పెరిగాయి.జాతర తరువాత తగ్గిన చికెన్ ధరలు మళ్ళీ పెరిగాయి.నెల రోజులకు పైగా వివాహాలు,గృహ ప్రవేశాలు ఇతర శుభకార్యాలు జరుగుతుండటంతో మాంసహారాల వినియోగం బాగా పెరిగింది.మండల కేంద్రమైన తాడిచెర్లతోపాటు అన్ని గ్రామాల్లో రోజుకు సుమారుగా రోజుకు 3క్వింటాళ్ల నుంచి 5క్వింటాళ్ల వరకు, శుభకార్యాల సమయంలో అదనంగా చికెన్ వినియోగం జరుగుతున్నట్లుగా అంచనా. వాడకానికి తగిన కోళ్ల ఉత్పత్తి జరగడం లేదు. ఉష్ణోగ్రతలు, గత అనుభవాల కారణాలతో కోళ్ల పెంపకం పరిశ్రమ తగ్గినట్లుగా వ్యాపారులు చెబుతున్నారు. చికెన్ వాడాకానికి తగిన ఉత్పత్తి కాకపోవడంతో ధరలు పైపైకి వెళుతున్నట్లుగా, ప్రస్తుతం చికెన్ ధర రూ.300, కిలో కోడి రూ.220 పలుకుతోంది.

ప్రస్తుతం హిందూ, ముస్లిం పండుగలైన ఉగాది, రంజాన్‌లు ఓవైపు, మరోవైపు పెళ్లిళ్ల సీజన్ కావడంతో చికెన్ బాగా డిమాండ్ పెరిగింది.మంగళవారం ఉగాది, గురు, శుక్రవారాల్లో రంజాన్ పండుగ కావడంతో చికెన్ వ్యా పారుల నుంచి ఆర్డర్‌లు బాగా పెరిగాయి.ఇదే తరుణంలో పెళ్లిళ్ల, శుభకార్యాలు ఉండటంతో ప్రతి ఇంటా పోచమ్మ, ఉప్పలమ్మ వంటి కార్యక్రమాలు నిర్వహించడంతో చికెన్ ధరలు పెరుగుతున్నాయి. మొక్కజొన్న వంటి పంటలు తగ్గడంతో దాన ధర పెరిగింది. ఇక హెచరిస్‌లో కోడి పిల్లల ధర పెరిగింది. రూ.25 నుంచి రూ.30 ఉన్న కోడిపిల్ల ధర ప్రస్తుతం రూ.53 పలుకుతోంది.ఇక నిర్వహణ ఖర్చులు పెరిగాయి. ప్రస్తుతం 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవడంతో కోళ్ళు తట్టుకోవు.ఉష్ణోగ్రతలు, వడగాల్పుల కాలం కావడంతో కోళ్ల పరిశ్రమకు నష్టం జరుగుతుందని భావించి నిర్వాహకులు, రైతులు కోళ్ల పెంపకానికి వెనుకంజ వేస్తున్నారు. ఉష్ణోగ్రతతో కోళ్లు చనిపోతే కోలుకోలేని దెబ్బ పడుతుందని భావిస్తున్నారు. కోళ్లు సాధారణంగా 40 రోజుల్లో 2 నుంచి 3 కిలోల బరువు పెరుగుతుంది.కానీ వేసవిలో 48 రోజులు పడుతుంది.ప్రస్తుతం ఒక కోడి పెంపకానికి రూ.125 నుంచి రూ.135 వరకు ఖర్చు అవుతుంది. కంపెనీలు ప్రస్తుతం రూ.145 వరకు విక్రయిస్తున్నాయి. దీంతో రిటైర్డ్‌గా స్కిన్ లెస్ చికెన్ రూ.300 నుంచి రూ.320 వరకు విక్రయిస్తుండగా, విత్ స్కిన్ లెస్ రూ.280, లైవ్ కోడి రూ.180 వరకు విక్రయిస్తున్నారు.

చికెన్ ధరలు ప్రియం : లక్ష్మన్

చికెన్ ధర ప్రియంగా మారింది. గతంతో పోలిస్తే దాదాపు రెట్టింపు ధరకు చేరింది.కిలో చికెన్ ధర రూ.300 కావడంతో చికేన్ వినియోగం తగ్గించాల్సి వస్తుంది.ప్రతి ఆదివారం చికెన్ రూ.200 నుంచి రూ.220 వరకు వెచ్చించాం.అలాంటిది రూ.300 పెట్టిన కేజీ రావడం లేదు.మటన్ దరతోపాటు చికెన్ ధర కూడా అందుబాటులో లేకుండా పోతుంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
4
గురువారం | ఏప్రిల్ 11, 2024 | www.navatelangana.com

శరీర దానానికి ముదుకు వచ్చిన బచ్చమ్మ

మెడికల్ కళాశాలకు మరణానంతరం దానం
దానానికి అంగీకార పత్రం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్

మరణానంతరం తన శరీరం సమాజానికి ఉపయోగపడాలని ముందుకు వచ్చి ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది ఆమె.. కురవి మండల కేంద్రానికి చెందిన పెండెం బచ్చమ్మ మరణానంతరం తన పార్థీవ దేహాన్ని మహబూబాబాద్ మెడికల్ కళాశాలకు అందజేసేందుకు ముందుకు వచ్చింది.. వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం ఉపయోగపడేందుకు తన మృతదేహం ఉపయోగ పడుతుందని తెలుసుకున్న బచ్చమ్మ బుధవారం అంగీకార పత్రాన్ని తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల సంఘం జిల్లా కన్వీనర్ పర్కాల రవీందర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... మరణానంతరం నేత్రాలు, శరీరం , బ్రెయిన్ డెత్ అయిన వారి నుంచి అవయవాలు దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో అవగాహన పెంచుకుని ఆపదలో ఉన్న వారికి పునర్జన్మను ప్రసాదించాలని కోరారు. మరణానంతరం బావి వైద్యులకు మృతదేహం పరీక్షలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. బచ్చమ్మ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని, అందుకు సహకరించిన కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్ర నాగేశ్వరరావు, రిటైర్డ్ ఉద్యోగి బాదె వెంకన్న దాత కుటుంబ సభ్యులు గుంటి శశిరేఖ, సురేష్, శ్రీ హరి, గజ్జెల కళ్యాణ్, చెల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

షీ టీం ఎస్సై సునంద

నవతెలంగాణ-మహబూబాబాద్

అపరిచిత వ్యక్తుల పట్ల మహిళలు, విద్యార్థులను అప్రమత్తంగా ఉండాలని షీ టీం ఎస్సై సునంద తెలిపారు బుధవారం ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక నాదేశాల మేరకు మహబూబాబాద్ మండలం కంబాలపల్లి ఉన్నత పాఠశాలలో ఏ హెచ్ టి యు యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి, ఎస్ఐ మాట్లాడారు . విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, సూచించారు మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు: ఉప్పలయ్య, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, శివరాణి, మల్లారెడ్డి , సతీష్ కుమార్ , తిరుపతి , సోమేశ్వర్ , వనజ తదితరులు పాల్గొన్నారు.

కంకర వేశారు... రోడ్డు పోయడం మరిచారు

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో కంకర వేసి రోడ్డు పోయడం మర్చిపోయిన అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు బుధవారం రోడ్డుపై నిరసన వ్యక్తం చేసిన సంఘటన చోటుచేసుకుంది. కొద్ది నెలల క్రితం చిన్నగూడూరు - మరిపెడ రహదారిలోని ఉగ్గంపల్లి గ్రామంలో రోడ్డుపై కొంతమేర కంకర వేసి తారు పోయకుండానే వదిలేశారు. కంకర రోడ్డుపై వాహనదారులు నిత్యం వెళుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఆర్ఎన్ బి అధికారులు ఇప్పటికైనా కంకర వేసి వదిలిన రోడ్డుపై తారు వేసి రోడ్డును పునర్ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో రామచంద్ర, బుచ్చి మల్లు,యాకయ్య,రమేష్ శ్రీను తదితరులు ఉన్నారు.

కేసముద్రం మార్కెట్‌కు సెలవులు

నవతెలంగాణ కేసముద్రం రూరల్

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు11 నుండి 15 వ తేదీ నాటికి సెలవులు ప్రకటించారు.సమస్త రైతు సోదరులకు, వ్యాపారస్తులకు, గుమస్తాలకు, దడవాయి, హమాలీ, కూలీవాండ్లకు తెలియజేయునది, ఈనెల 11 ,12,13,14,15 రంజాన్ పండుగ ప్రభుత్వ సెలవు సందర్భంగా, ది.(శనివారం), (ఆదివారం) వారాంతపు సెలవుల సందర్భంగా మార్కెట్ యార్డునకు సెలవు ప్రకటించనైనది. తిరిగి (సోమవారం) నాడు మార్కెట్ నందు క్రయ విక్రయాలు జరుగును. కావున విషయమును రైతులు గమనించి సహకరించగలరు.అని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమర్ లింగేశ్వర రావు తెలిపారు.

ఘనంగా మాత్మ జ్యోతిరావు పూలే జయంతి

నవతెలంగాణ-గూడూరు



మ మండలంలోని మచ్చెర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిధులుగా ఉమ్మడి రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్నంది రామయ్య హాజరై పూలమాలలు వేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఆదర్శనీయమన్నారు 11 ఏప్రిల్ 1827 మహారాష్ట్రలోని పూణే నగరంలో గోవిందరావు పూలే చీమనాభాయ్ దంపతులకు జన్మించారు .మహారాష్ట్రకు చెందిన భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత, కుల వ్యతిరేక సంఘసంస్కర్త మరియు రచయిత అతని పని అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళలు అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి హర్షించదగ్గర అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ళ వెంకన్న , కొడెం రజిత మండల ప్రధాన కార్యదర్శి మేడ వసంత కార్యదర్శి చుంచా బాలయ్య ఉపాధ్యాయులు నలమాస వెంకన్న, యాకూబ్ ,జ్యోతి ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

ఎంపీడీవో రేవతి

నవతెలంగాణ -మరిపెడ



మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని మరిపెడ ఎంపీడీవో గద్దె రేవతి అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, తాగునీరు ఎలక్ట్రిషన్, మైనర్ రిపేరు, టాయిలెట్స్, తదితర మరమ్మతులు తోపాటు కొత్తగా బాలికల మరుగుదొడ్ల నిర్మాణం పైన కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎం ఎన్ ఓ అనితాదేవి, డిఆర్పియం రామ్మూర్తి, ఏపిఎం రాములు, రోడ్డు భవనాల శాఖ ఏ ఇ శివకుమార్ , ఏ ఏ పీ ఆర్ ఆర్ సి యాదగిరి , వివిధ పాఠశాలలు చెందిన ఉపాధ్యాయులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

జయహెూ సంజీవన్న పాట సీడీ ఆవిష్కరణ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని కల్వల గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ మాజీ సర్పంచ్ గంట సంజీవ రెడ్డి పై అభిమానంతో మండల కాంగ్రెస్ యూత్ నాయకులు భూక్య రాంచంద్రు నాయక్ సమర్పణలో రూపొందించిన జనం మెచ్చిన నాయకుడు, జయహెూ సంజీవన్న పాట సీడీని ఆవిష్కరించినట్లు రాంచంద్రు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం, ఇనుగుర్తి మండలాధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, కూరెళ్లి సతీష్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు భూక్య మల్సూర్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, నాయకులు, మాజీ వార్డు సభ్యులు కొంతం శ్రీనివాస్ పాల్గొన్నారు.

విప్లవ కళారంగంలో భీష్ముడు కానూరి

నవతెలంగాణ-బయ్యారం



విప్లవ కళారంగంలో భీష్ముడుగా పేరు గాంచిన యోధుడు కానూరి వెంకటేశ్వరరావు సృష్టించిన కళారూపాలు ప్రజలలో చైతన్య జ్వాలలు రగిలించాయని, ప్రజా రచయితల సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ కవి, రచయిత జీవన్ అన్నారు. బుధవారం అరుణోదయ సాంస్కతిక సమాఖ్య రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వేణు అధ్యక్షతన బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కానూరి 9 వ వర్ధంతి సభలో జీవన్ ప్రధాన వక్తగా హాజరై ప్రసంగించారు. జీవన్ ప్రసంగిస్తూ... కానూరి కళల కారా?నా లాంటి వాడని, ప్రతి పోరాటాన్ని కళారూపంగా మలిచి సమాజానికి అందించిన గొప్ప వ్యక్తని, ఆయన సజించని రంగం లేదని, ఆయన సృష్టించిన కళారూపాలు సజీవంగా సమాజం ముందున్నాయని అన్నారు. శ్రీకాకుళ సాయుధ పోరాటం నుండి గోదావరి లోయ రైతాంగ పోరాటం వరకు ఎమర్జెన్సీ చీకటి పాలన మొదలు ప్రభుత్వాల నిరంకుశ పాలన వరకు రాజ్యహింసని చీల్చి చెండాడుతూ ప్రజాపోరాటాలను ఎత్తిపడుతూ అనేక రకాల పాటలు రాయటంతో పాటు అద్భుతమైన కళా రూపాలను రూపొందించి స్వయంగా ఊరూరా ప్రదర్శించాడని ఆయన అన్నారు. నేడు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు పునాదులను ముప్పై సంవత్సరాల ముందే కానూరి గుర్తించి రాముడో దేవుడో నీకిదేమి ఖర్మరో, రాజకీయ రొంపిలోకి నిన్నే లాగారురో అంటూ వ్యంగ పాటలతో ప్రజలను జాగతం చేశాడని అన్నారు. నోరులేని పీడితుల వైపు కవి, కళాకారుడు నిలబడాలని చెప్పిన కానూరి జీవిత కాలం పాటు అలాగే నిలబడ్డాడని అన్నారు. ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. గోవర్ధన్, కానూరి కూతురు అరుణ(బేబక్క), ఏపిటీఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సి. బాబురావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, పిఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఊకె పద్మ, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు తారాచంద్, జిల్లా కార్యదర్శి చారి హరీష్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, మోకాళ్ళ మురళీ క్రిష్ణ, శివారపు శ్రీధర్, బూర్క వెంకటయ్య, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేశ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదారపు నాగరాజు, బోనగిరి మధు, అజయ్, పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుడుం వీరభద్రం, సహాయ కార్యదర్శి ధనసరి కుమారి, గౌని భద్రయ్య, మాజీ సొసైటీ చైర్మెన్ రామగిరి బిక్షం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మాధంశెట్టి నాగేశ్వరరావు, అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఎం. గిరి, జిల్లా నాయకులు గజ్జి లింగన్న, పూనెం లింగన్న, బట్టు నాగేశ్వరరావు, మెంతిని కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి మూలాన్ని గుర్తించేది హెూమియోపతి వైద్యం

నవతెలంగాణ-మహబూబాబాద్



సూక్ష్మమైన హెూమియోపతి గుళికతో అనితర సాధ్యమైన వ్యాధులను నయం చేయవచ్చునని, ప్రపంచంలో అతి తక్కువ ఖర్చుతో వ్యాధుల నుండి శాశ్వతమైన పరిష్కారం చూపించే హెూమియోపతి వైద్యాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని హెూమియోపతి మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లో హెూమియోపతి వైద్య ప్రదాత: డాక్టర్ శామ్యూల్ హానిమన్ 269 వ జయంతి ని పురస్కరించుకొని లి"ప్రపంచ హెూమియోపతి దినోత్సవ0"లి సందర్భంగా హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 158 దేశాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో హెూమియోపతి విద్యను అభ్యసిస్తున్నారని, భారతదేశంలో సుమారు 150 వైద్య కళాశాలలు, 40 పీజీ వైద్య కళాశాలలు ఉండటమే కాకుండా, సుమారు మూడు లక్షల మంది సుశిక్షితులైన హెూమియోపతి వైద్యులు భారతదేశంలో హెూమియోపతి వైద్య సేవలు అందిస్తున్నారని, ప్రపంచ హెూమియోపతి దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, మున్సిపల్ కార్మికులకు ఉచితంగా హెూమియోపతి మందులను మరియు టీ- షర్ట్స్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎస్.ఎస్.ఎస్. అధికారి కూతురు సత్యనారాయణ, అరవింద ఎడ్యుకేషన్ సొసైటీ అధినేత చంద్రదేవ్, సమాజ సేవకులు దైద వెంకన్న, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రరావు, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, సుంకర సంపత్ కుమార్, బేతి సతీష్, యాకూబీ, రాజేందర్, సునీల్, భారతి, జ్యోతి, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

పారిశుధ్య లోపం....? జాతీయ రహదారుల పై పారిశుధ్య కుప్పలు..!

అధికారుల పర్యవేక్షణ కరువు..

నవతెలంగాణ- మరిపెడ



జాతీయ రహదారులపై పారిశుధ్య మూటలతో దర్శనమిస్తున్న వైనం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో నెలకొంది. పారిశుధ్యం లోపం కొట్టొచ్చినట్లుగా కనబడుతుంది, వరంగల్ టు ఖమ్మం 563 జాతీయ రహదారి, మహబూబాబాద్ టు సూర్యాపేట 365 జాతీయ రహదారుల కు రెండు వైపులా పలు రకాల పదార్థాలతో కూడిన పారిశుధ్యం బస్తా సంచులలో కట్టి కుప్పలు కుప్పలుగా పడి ఉన్న మున్సిపాలిటీ అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా ఉంటూ పట్టించుకోవడంలేదని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న తోళ్ల దుకాణాలు, మటన్ దుకాణాలు, చికెన్ షాపులు, ఉల్లిగడ్డ, అల్లం ఎల్లిపాయ , బిర్యాని సెంటర్ , తదితర ఫాస్ట్ ఫుడ్, ఉండబడిన వేద పదార్థాలను సూర్యాపేట, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ నాలుగు దిక్కుల తో పాటు కొండ సముద్రం చెరువు కట్టపై, మాకుల చెరువు, కట్టలపై ఇష్టం వచ్చిన రీతిలో పారిశుద్యం పెర్కపోయి ఉందన్నారు.రోడ్డు వెంట వెళ్లే వాహనదారులు ముక్కులు మూసుకొని వెళ్లవలసిన దుస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరిపెడ మున్సిపాలిటీలో కూన్య తండ దగ్గర డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసినా కానీ ట్రాక్టర్ డ్రైవర్లు, దూరం వెళ్లలేక ఎక్కడబడితే అక్కడే పారిశుధ్యాన్ని వదులుతున్నట్లు పట్టణ వాసుల ద్వారా తెలుస్తుంది, మున్సిపాలిటీ లో డంపింగ్ యార్డ్ పారిశుధ్య పరిరక్షణ కోసం ట్రాక్టర్లు ఇతర వాహనాలలో వాడుతున్నట్లు లక్షల రూపాయలు డీజీలకు ఖర్చు చేస్తున్నట్టు చూపుతున్న పరిశుద్ధ పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్లు కనిపిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉందని పేర్కొంటున్నారు. ఉన్న వార్డు కౌన్సిలర్లు అంతా బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారే కావడం, అధికార పార్టీకి చెందిన వారు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో అటు అధికారులను సిబ్బందిని దండించే వారు లేక ఇష్టారాజ్యంగా సాగుతున్నట్లు పలువురు వ్యాపారస్తులు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మరిపెడ మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఈ దుస్థితిని కట్టడి చేయాలని, అట్లాగే రోడ్డుకు నాలుగు దిక్కుల మూటల తో కుప్పలు కుప్పలుగా పడి ఉన్న పారిశుధ్యాన్ని తొలగించాలని పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

వరంగల్ పార్లమెంట్ సమగ్రాభివద్ధికి కృషి చేస్తా

వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్

నవతెలంగాణ-తొర్రూరు



దేశం సుభిక్షంగా, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే 3వసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని, అందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఉందని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక వెంకటేశ్వర కళ్యాణ మండపం లో తొర్రూరు, పెదవంగర, రాయపర్తి మండలాల బిజెపి పార్టీ కార్యకర్తల విస్తతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గత పది సంవత్సరాల పాలనలో అవినీతి లేని పాలనను అందించి అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీ కి దక్కుతుందన్నారు. గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించినవారు ఈ ప్రాంత అభివద్ధికి ఎలాంటి కృషి చేయకపోయినా ఈ ప్రాంత అభివద్ధికి మోడీ కృషి చేశారని, ఈసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రధాని మోడీ ఆధ్వర్యంలో వరంగల్ అభివద్ధికి కృషి చేస్తానని అందులో భాగంగా మామునూరు విమానాశ్రయం, వరంగల్ ఏనుమాములలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ, పాలకుర్తిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తో పాటు మోడల్ పార్లమెంట్ నియోజకవర్గంగా అభివద్ధి చేసి చూపిస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని, ఈ ప్రాంత అభివద్ధిలో తన వంతు కృషి చేసేందుకు మీ ఆశీర్వాదాలు అందించాలని కోరారు.రాయపర్తి మాజీ ఎంపీపీ నాగపురి రాంబాబు, తొర్రూరు పట్టణానికి చెందిన చలువాది సత్యనారాయణ,కేవ్ సింగ్ ,లతో పాటు మరికొంత మంది పార్టీ లో చేరారు. పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు,వన్నాల శ్రీరాములు, డాక్టర్ టి రాజేశ్వరరావు, మానుకోట జిల్లా అధ్యక్షులు వైవీ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి, మురళీధర్ గౌడ్, కుమారస్వామి, కోటేశ్వర్, మురళీ, మనోహర్, తిరుపతి రెడ్డి, దామోదర్ రెడ్డి,ధర్మారపు వెంకన్న, కొలుపుల శంకర్, పల్లె కుమార్,సాయిని ఝాన్సీ,రచ్చ కుమార్, నరేందర్, పులేందర్, అలిసేరి రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ కార్మికుల పని వేళలు మార్చాలి

భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రవి

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ పనులు చేస్తున్న సిబ్బంది పని వేళలు మార్చాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ కట్ట స్వామికి ప్రతినిధి బందం వినతిపత్రం అందజేశారు. అనంతరం రవి మాట్లాడుతూ ఏప్రిల్, మే నెలలో ఎండలు తీవ్రంగా ఉన్నాయని వాటి నుండి రక్షణ పొందటానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం చెబుతుందని అన్నారు. ఓ ఆర్ ఎస్, నీడ పరికరాలు ఇవ్వాలని కోరారు.మున్సిపల్ కార్మికులు ఉదయం 4 గంటల నుండి 12 గంటల వరకు విధులు నిర్వహిచాటానికి అవకాశం కల్పించాలని అన్నారు. ఇదే తరహాలో మహబూబాబాద్ మున్సిపాలిటీలో అమలవుతుందని తెలియజేశారు. సబ్బులు, కొబ్బరి నూనెలు గత 7నెలల నుండి ఇవ్వటం లేదని వాటిని వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పిఎఫ్ డబ్బులు జమ కావడం లేదని,ఈఎస్ఐ కార్డుల కోసం తిరిగి తిరిగి చెప్పులు అరుగుతున్నాయని అన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పై డిమాండ్లను పరిశీలించి అమలకు పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వేర్పుల మహేందర్, తొరూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్, కూడలి నవీన్, పారానంది మోహన్, గుంటగ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు. కమిషనర్ దష్టికి తీసుకుపోయి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని మేనేజర్ కట్ట స్వామి హామీ ఇచ్చారు.

ప్రభుత్వ పాఠశాలలకు నిధులు మంజూరు

ఎంపీడీవో సిలార్ సాహెబ్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలలకు నిధులు మంజూరు అయినట్లు ఎంపీడీవో సిలార్ సాహెబ్ తెలిపారు బుధవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో మౌలిక వసతుల గురించి చర్చించి ప్రభుత్వ నుండి మండలంలో ఉన్న 28 పాఠశాలలకు రూ. 97.80000/మంజూరి అయినట్లు తెలిపారు మీ యొక్క పాఠశాలలో అత్యవసర పనులు గుర్తించి కమిటీ సభ్యుల ద్వారా తీర్మానం చేయాలని కమిటీలకు సూచించారు ఈ కార్యక్రమంలో మహంకాళి బుచ్చయ్య, డిపిఎం నలిని ఏపిఎం సంజీవరావు, ఏఈ అరుణ్ తేజ్, మరియు మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యా కమిటీ చైర్మన్ లు పాల్గొన్నారు.

నోటుకి ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతే!

జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్

నవతెలంగాణ-తొర్రూరు

ఎన్నికల్లో రాజకీయనాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్ అన్నారు. బుధవారం తొర్రూరు కేంద్రంలోనీ పూలే చౌక్ లో ఓటు అమ్ముకోవద్దు... డబ్బుకి, మద్యానికి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా. శవంతో సమానం పోస్టర్లను జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా - పోటీచేసే అభ్యర్థుల నైతికవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థత మొదలైన వాటిని వివేచించి మాత్రమే అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు. ఎన్నికల్లో రాజకీయ నాయకుల ధన ప్రలోభాన్ని, ఓట్ల కొనుగోలును ఎండగడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల ఓటర్ల బాధ్యతను చాటి చెపుతూ జైభారత్ ఉద్యమం ఆధ్వర్యంలో జైభారత్ 'జస్ట్ ఓట్ క్యాంపెయిన్'ను తెలంగాణ వ్యాప్తంగా ఉధతంగా చేపడుతున్నామని జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్లకుండ యకన్న, వెళ్తురి పూర్ణ చందర్, సిద్ధు, రాజేందర్, కనుకుట్ల కుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజేష్ యాదవ్

నవతెలంగాణ-తొర్రూరు

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణవాసి బసన బోయిన రాజేష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. రాజేష్ యాదవ్ గత కొంతకాలంగా కాంగ్రెస్ యువజన విభాగం మండల నాయకునిగా పార్టీ పటిష్టతకు కృషి చేశారు. ఈ సందర్భంగా రాజేష్ యాదవ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా నియమించడం తన బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి, కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి,మాజీ టీపీసీసీ సభ్యుడు కె.నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, జిల్లా, మండల నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-మహదేవపూర్



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జామ మసీద్ లోని ముస్లిం మైనార్టీ సోదరులకు ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ పండగ సందర్భంగా మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలీ మారుతి తోపాటు ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, ముస్లిం మైనార్టీ పెద్దలు మహమ్మద్ అబ్దుల్ ఫాజిల్, మహమ్మద్ ఇర్ఫాన్, జామా మజీద్ అబ్బసియ మజీద్ ఉపాధ్యక్షులు అబిబ్, బిసి ఫోరం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ యూసఫ్, మండల అధ్యక్షులుమహమ్మద్ అరిఫ్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్, మస్కా శంకర్, బల్ల సంపత్, విజయగిరి అమ్ములు,అయిలి వర్షిత్, తదితర సభ్యులు పాల్గొన్నారు

ములుగు సబ్ రిజిస్ట్రార్‌గా సజన్ బాధ్యతల స్వీకరణ

సత్కరించిన డాక్యుమెంట్ రైటర్లు

నవతెలంగాణ- ములుగు



ములుగు సబ్ రిజిస్ట్రార్‌గా ఖమ్మం జిల్లాకు చెందిన సజన్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్, ములుగు జిల్లా నాయకుడు ముంజల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో సబ్ రిజిస్టర్ సజన్‌ను ఘనంగా సన్మానించినారు. అనంతరం ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ అధికారి ప్రజలకు స్వచ్ఛందం గా సేవలు అందించాలని, నిస్వార్థంగా సేవ చేయాలని అన్నారు. బాధ్యతలు సక్రమంగా నిర్వ హించాలని, అవినీతి అక్రమాలకు తావు లేకుండా క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వహించాలని ఆయన కోరారు.

జీఎస్టీ పాలనకు చరమగీతం పాడాలి

- మంత్రి దనసరి సీతక్క

నవతెలంగాణ-మంగపేట



పేదవారు తినే తిండి నుండి వారి సాధారణ వినోదమైన టీవీ వరకు మోయలేని పన్నుల భారం విధించిన బీజేపీ జీఎస్టీ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని బోరు నర్సాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరామ్‌రెడ్డి అధ్యక్షతన మండలస్థాయి కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. మంత్రి సీతక్క మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ హాజరై మాట్లాడారు. బలరంనాయక్‌ను బారి మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను బూత్ లెవల్ నుంచి ప్రజల్లోకి తీసుకు వెళాలని తెలిపింది. బీఆర్ఎస్, బీజేపీ వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని పక్కన పెట్టి మత ఘర్షణలకు కారణమవుతున్న బీజేపీ దేశంలో చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. మున్నాళ్లకే కూలిపోయే ప్రాజెక్టులు కట్టిన బీఆర్ఎస్, ఒక్క ప్రాజెక్టు కూడా కట్టని బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ ప్రాంత ప్రధాన సమస్యల్లో ఒకటైన కరకట్ట నిర్మాణానికి, గురారం వాగు, నరసింహసాగర్ ప్రాజెక్టులు పరిశీలనలో ఉన్నాయని పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఈ పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన రాహుల్ గాంధీని ప్రధానిగా గెలుపించుకుంటే దేశంలో సంక్షేమ పాలన జరుగుతుందన్నారు. అలా కాకుండా రాజ్యాంగాన్ని మార్చే కుట్ర పన్నుతున్న పార్టీకి పట్టం కడితే అన్ని వర్గాల ప్రజలు అన్యాయమైపోతారని అన్నారు. ఏదీ సంక్షేమ ప్రభుత్వమో ఏది సంక్షోభ ప్రభుత్వమో ప్రజలకు తెలిసేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఆలస్యమైన సమావేశం..

ఉదయం 9గంటలకు ప్రారంభం కావాలసిన ముఖ్య కార్యకర్తల సమావేశం మధ్యాహ్నం 2గంటల దాకా ప్రారంభం కాక పోవడంతో మండలంలోని పలు గ్రామాల నుండి సీతక్క కోసం బోరు నర్సాపురం గ్రామంలోని సభా స్థలికి ఆతృతగా విచ్చేసిన కార్యకర్తలు సమావేశం ఆలస్యం కావడంతో కొంత అసహనానికి గురయ్యారు. ఎండ తీవ్రతను లెక్క చేయకుండా ఉదయం తొమ్మిది, పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల దాకా సీతక్క కోసం ఎదురు చూసిన కార్యకర్తలు సమావేశం జరుగుతున్నప్పుడు తమకు కలిగిన ఇబ్బందిని వ్యక్తం చేశారు. సకాలంలో సమావేశాలు జరిగేలా చూడాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ప్రముఖ నాయకుడు సభా ముఖంగానే తన అభిప్రాయాన్ని తెలిపాడు. అనంతరం సమావేశం సందర్భంగా మాట్లాడుతున్న సీతక్క సమాచార లోపం వల్లనే ఈ ఇబ్బంది తలెత్తిందని పునరావృతం కాకుండా చూస్తామని కార్యకర్తలకు నచ్చజెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు చింతా పరమాత్మ, అయ్యోరి యాణయ్య, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, హిదాయతుల్లా, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కొమరగిరి సామ్రాజ్యం, నాశిరెడ్డి సాంబశివరెడ్డి, కోడెల నరేష్, మురుకుట్ల నరేందర్ కర్రి నాగేంద్రబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



'తాగునీటి సమస్య తలెత్తొద్దు'

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అన్నారు. బుధ వారం మండలంలోని రంగాపురం, మొట్లపల్లి, మెట్టుపల్లి గ్రామాల్లో పర్యటించి నీటి ట్యాంకులను, మిషన్ భగీరథ పైపులైన్ లను, ప్రయివేటు నీటి శుద్దికరణ కేంద్రాలను పరిశీలించారు. నీటి ఎద్దడి గురించి ఆయా గ్రామాల్లోని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ వేసవిలో ఏ గ్రామాల్లో నీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-గణపురం

వేసవిలో ప్రజలు వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్ఓ మధుసూదన్ అన్నారు. బుధవారం గణపురం మండల కేంద్రంలో, బుద్ధారం గ్రామపంచాయతీల్లో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. రానున్న రెండు నెలలు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు ఎండదెబ్బ వల్ల ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర మందులతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఉపాధి హామీ పనులలో ఎవరైనా వడదెబ్బకు గురి అయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తీసుకురావాలని అన్నారు. ఉదయం లేదా సాయంత్రం సమయాల్లో పనులు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గణపురం, బుద్ధారం గ్రామపంచాయతీ అధికారులు, డాక్టర్ అనూష, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి తోడ్పాటందించాలి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు పాఠశాల అభివృద్ధికి పూర్తి స్థాయి తోడ్పాటు అందించాలని మండల ప్రత్యేక అధికారి సునీత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏపీఎం రవి వర్మ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు, గ్రామ సంఘం అధ్యక్షురాలు ఇద్దరు పేరున సంయుక్తంగా బ్యాంకు ఖాతా ప్రారంభించాలన్నారు. కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కరించాలన్నారు. రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత కమిటీ సభ్యులపై ఉందన్నారు. ఈ నెల13న ప్రారంభం కానున్న పనుల్లో నాణ్యత పర్యవేక్షణ బాధ్యత మహిళా స్వయం సహాయక సంఘాలది ప్రధానమైన పాత్ర ఉందన్నారు. నిధుల సమపార్జనలో ఇబ్బందులు లేకుండా 20శాతం నిధులను ప్రభుత్వం ముందస్తుగా చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ ఏఈ మహేందర్, మండల కో ఆర్డినేటర్ కుమారస్వామి, మొగుళ్ళ పల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం విజయపాల్ రెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, మండల సమాఖ్య కార్యదర్శి శోభ, కోశాధికారి శిరీష, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ నేపథ్యంలో 8మంది బైండోవర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో మండలంలోని పసర పోలీస్ స్టేషన్ పరిధిలో 8 మందిని తాహసిల్దార్ సజన్ కుమార్ ముందు బుధవారం బైండోవర్ చేసినట్లు ఎస్ఐ ఏ కమలాకర్ తెలిపారు. పస్రా గ్రామానికి చెందిన ఎం సత్యనారాయణ, జి నాగేశ్వరరావు, బి చక్రమ్మ చంద్రు తండా నుండి బి తారచంద్, దుంపలగూడెం గ్రామం నుండి బి వెంకట్ రామ్, సంద్రగూడెం నుండి అజ్మీర వాల్య, అజ్మీర రవీందర్, హోట్కర్ సేవ లను అదుపులోకి తీసుకుని భవిష్యత్తులో ఎలాంటి తప్పులు చేయకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ముందు జాగ్రత్తగా బైండోవర్ చేసినట్టు చెప్పారు.

అనితర సాధ్యమైన వ్యాధులను నయం చేయొచ్చు

- పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ సీతక్క

నవతెలంగాణ - ములుగు



వ్యాధి మూలాన్ని గుర్తించేది హోమియోపతి వైద్యమని, సూక్ష్మమైన హోమియోపతి గుళికల తో అనితర సాధ్యమైన వ్యాధులు నయం చేయవచ్చునని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి, స్త్రీ- శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం నాడు జిల్లా కేంద్రంలో హోమియోపతి వైద్య ప్రదాత డాక్టర్ శామ్యూల్ హానిమన్ 269వ జయంతి, ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ దీర్ఘకాల వ్యాధులను, ఇతర పలు రకాల వ్యాధులను హోమియోపతి మందుల ద్వారా అతి తక్కువ ఖర్చుతో నయం చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. చిన్నపాటి గుళికలే పెద్ద పెద్ద వ్యాధులను నయం చేయడంతో పాటు కొన్ని రకాల వ్యాధులు సోకకుండా ముందస్తుగా వేసుకునే మందులు హోమియోలో ఉన్నాయని అన్నారు. హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 158 దేశాల్లో ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో హోమియోపతి విద్యను అభ్యసిస్తున్నారని, భారతదేశంలో సుమారు 150 వైద్య కళాశాలలు, 40 పీజీ వైద్య కళాశాలలు ఉన్నాయని అన్నారు. సుమారు 3లక్షల మంది సుశిక్షితులైన హోమియోపతి వైద్యులు దేశంలో హోమియోపతి వైద్య సేవలు అందిస్తున్నారని, ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు ప్రస్తుత వేసవి లో వడదెబ్బ తగలకుండా గుళికలు వేశారు. ఉచితంగా హోమియోపతి మందులను, పేదలకు టీ- షర్ట్స్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు హోమియోపతి వైద్యులు గుర్రపు శ్రీధర్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర నాయకులు కొండ బత్తుల ఈశ్వర్ కుమార్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, సుంకర సంపత్ కుమార్, బేతి సతీష్, యాకూబీ, రాజేందర్, సునీల్, భారతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా బలరాంనాయక్‌ను ఆదరించాలి : మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



మైబాద్ నుండి ఎంపీగా పోటీ చేస్తున్న బలరాం నాయక్‌ను ఆదరించాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. ఏటూరు నాగారంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు తన బాధ్యతేనని, ఎన్నిక కోడ్ లేకుంటే ఈ తరుణంలో పనులు మొదలు అయ్యేదని అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీశ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో జరిగిన మండల విస్తృత స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పోరిక బలరాంనాయక్‌తో మంత్రి హాజరై మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ముళ్ల కట్ట బ్రిడ్జి నిర్మాణం జరిగిందన్నారు. జాతీయ రహదారి నిర్మాణాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి ఏమిలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ పాలనతో మిషన్ భగీరథ పేరుదో దోచుకున్నారన్నారు. పోరిక బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో ఆదరించాలని కోరారు. ఇందుకు బూత్ ఇన్‌చార్జిలు సైతం కృషి చేయాలన్నారు. ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపుతానని మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ అన్నారు. గతంలో నేను ఎంపీగా ఉన్నప్పుడే ఈ జాతీయ రహదారి నిర్మాణం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ బ్లాక్ అధ్యక్షుడు వెంకన్న కన్నాయిగూడెం జడ్పిటిసి చందు జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అయ్యోబ్, మండల అధ్యక్షుడు చిటమట రఘు రవళి రెడ్డితో పాటు నాయకులు, ఎల్లయ్య, లాలయ్య గౌస్, రవి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో తాగునీరు సమస్యలు తలెత్తకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-మల్హర్‌రావు



పల్లెల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మండల ప్రత్యేక అధికారి, గ్రిడ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 7న నవ తెలంగాణ దినపత్రికలో 'నాచారంలో తాగునీటి ఎద్దడి' అనే కథనం ప్రచురితం కాగా ఎట్టకేలకు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ స్పందించారు. బుధవారం మండలంలోని లంబాడీ తండా, అన్సాన్ పల్లి, నాచారం, రుద్రారం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వారం రోజుల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. మంచినీటి సమస్య ఉన్న గ్రామాలలో పర్యటించి మంచినీటి సరఫరా ప్రక్రియను క్షేత్రస్థాయిలో మండల ప్రత్యేక అధికారి, గ్రిడ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల మూలంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని తద్వారా మంచినీటి సమస్య ఏర్పడుతున్నట్లు తెలిపారు. మంచి నీటి సమస్యను వారం రోజుల్లో పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో జియాలజిస్ట్‌ల ద్వారా ప్రత్యేకంగా సర్వే నిర్వహించి భూగర్భ జలాల లభ్యతను పరిశీలించి నూతన బోర్ వెల్స్ ఏర్పాటు చేసి తాగునీటి సరఫరాను చేపడతామని తెలిపారు. బోర్ వెల్స్ ఏర్పాటు చేసిన తర్వాత కూడా నీటి లభ్యత తక్కువగా ఉంటే సింగరేణి సంస్థ సహకారంతో ట్యాంకర్ల ద్వారా ప్రతి ఆవాసానికి నిరంతరాయంగా మంచినీటిని సరఫరా చేస్తామని పేర్కొన్నారు. మంచినీటి సమస్య ఉన్న గ్రామాలలో తక్షణ పరిష్కారానికి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపిఓలు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణతో సమస్య సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన మేరకు నీటి సరఫరాకు కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అవినాష్, తహసీల్దార్ రవి కుమార్, ఎంపీడీఓ శ్యాంసుందర్, గ్రిడ్ డీఈ పరమే శ్వరి, అర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరిత, కార్యదర్శులు, పాల్గొన్నారు.

కాలుతున్న అడవులను కాపాడిన ఫారెస్ట్ అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

',కొయ్యూర్ అడవుల్లో కార్చిచ్చు' అనే కథనం నవ తెలంగాణ దినపత్రిక వరంగల్ ఎడిసిన్ లో మంగళ వారం ప్రచురించిన విషయం తెలిసిందే.ఈ కథనానికి కొయ్యూర్ ఫారెస్ట్ రేంజర్ కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం పారెస్ట్ సెక్షన్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, ఇంతియాజ్ ఆధ్వర్యంలో మల్లారం, వళ్లెంకుంట గ్రామాల బీట్ పరిధిలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై కాలుతున్న అడవులను రక్షించడానికి మంటలు ఆర్పేయత్నం చేశారు. చెలరేగుతున్న మంటలు ఆర్పేయడానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు సెక్షన్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి ఇంతియాజ్,బీట్ అధికారులు విష్ణు,మహేందర్, సాయికృష్ణ, వనజ, నరేశ్, వాచర్ శ్రీశేలం, ఉషా తదితరులు అడవుల్లోకి ద్విచక్రవాహనాలపై వెళ్లి మల్లారం, వళ్లెంకుంట బీట్ పరిధి మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు నుంచి గుట్టల్లో భారీగా మంటలు చెలరేగడంతో దాదాపు పది ఎకరాల మేర పారెస్ట్ కాలిపోయింది. అటవీశాఖ అధికారులు చాకచక్యంగా వ్యవహరించి చెలరేగుతున్న మంటలు ఆర్పేయత్నం చేశారు.కొయ్యూర్ రేంజ్. పరిధిలో సిబ్బంది తక్కువగా ఉండటం ద్వారా కొంత మేర ఇబ్బందులకు గురివుతున్నట్లుగా సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 12మంది బీట్ అధికారులకు, 6 గురు మాత్రమే ఉన్నారని, వాచర్స్, బిస్కెప్ సిబ్బంది సైతం లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు.

మొక్కలు ఎండిపోకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ - ములుగు

నర్సరీ, ఎవెన్యూ ప్లాంటేషన్ లలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో డీఆర్డిఏ పీడీ శ్రీనివాస్ కుమార్, ఏపీడీ వెంకటనారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఏపిఓ, ఈసిలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కలు నాటేందుకు నర్సరీలలో మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని నర్సరీలలో జామ, అల్లనేరేడు, అలోవెరా వంటి మొక్కలను పెంచాలని అన్నారు. మొక్కలు పెంపకం పని ప్రదేశాలలో కార్మికులకు తాగునీరు, నీడ టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధి హామీలో అన్ని మండలాల్లో ఎక్కువ పని దినాలు కల్పించేలా చూడాలన్నారు. జరిగిన పనులకు లేబర్ పేమెంట్, మెటీరియల్ పేమెంట్ వారంలోగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బృహత్ పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలు చనిపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోజిల్లాలోని ఏపీఓలు, ఈసిలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి : ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ

నవతెలంగాణ - ములుగు

వేసవిలో తాగు నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి బుధవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ,అమ్మా ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివద్ధి, వేసవిలో తాగు నీటి ఎద్దడి నివారణ చర్యలు తదితర అంశాలపై సమీక్షించారు. ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశం మందిరము నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు పి శ్రీజ, సిహెచ్ మహేందర్ జి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రకతి వనాన్ని అదనపు కల్టెర్ తనిఖీ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రం లోని పల్లె ప్రకృతి వనాన్ని, నర్సరీని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పచ్చదనం పెంచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో పల్లె ప్రకతి వనాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి మండలంలో సుమారు 5 నుంచి 10 ఎకరాల్లో బృహత్ పల్లె ప్రకతి వనంను ఏర్పాటు చేశామన్నారు. వేసవి దృష్ట్యా మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ రఘు, ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి సీతక్క పరామర్శ

నవతెలంగాణ - ములుగు

మణుగూరు పట్టణానికి చెందిన రాష్ట్ర మంత్రి డాక్టర్ సీతక్క వ్యక్తిగత సహాయకుడు బండారి సతీష్ తండ్రి బండారి వెంకటేశ్వర్లు ఇటీవలే మరణించగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ లు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ పరామర్శ

మంత్రి సీతక్క వ్యక్తిగత సహాయకుడు (పిఏ) బండారి సతీష్ తండ్రి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ బుధవారం మణుగూరు కి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ నేపాల్ రావు, ములుగు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కల నాగరాజు ,ములుగు మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ - తాడ్వాయి

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, గత పీఏ (పర్సనల్ అసిస్టెంట్) బండారి సతీష్ తండ్రి బండారి వెంకటేశ్వర్లు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. బుధ వారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మేడారం ఉత్సవ కమిటీ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాయ వెంకటేశ్వర్లు(కోడి), ముజఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మిత్రుడి కుటుంబానికి 45 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తోటి మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన గోపగాని సురేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అతనితో కలిసి చదువుకున్న బాల్యమిత్రులు రూ.45 వేల ఆర్థిక సాయం అందించారు. బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు బుర్ర ధనంజయ్, చింతకింది సతీష్, శివ, రాకేష్, భరత్,మధు, విష్ణు, కుమార్, ప్రశాంత్, కరుణ,అరుణ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
6
గురువారం | ఏప్రిల్ 11, 2024 | www.navatelangana.com

దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఉపాధి పనులు: ఎంపీడీవో

నవతెలంగాణ-పెద్దవంగర



అడిగిన ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డు ద్వారా ఉపాధి హామీ పథకం కింద పని కల్పిస్తామని ఎంపీడీవో వేణుమాధవ్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన ఈజీఎస్, తాగునీటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఉపాధి లేదంటూ ఏ ఒక్క కూలీ ప్రశ్నించకుండా, దరఖాస్తు చేసిన ప్రతి కూలీకి ఉపాధి కల్పిస్తామన్నారు. కూలీలకు ప్రతి వారం విధిగా వేతనాలందేట్లుగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేతనాలు అందలేదనే సమస్య ఎట్టి పరిస్థితుల్లో రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లోని పల్లె ప్రకృతివనాల్లో ఒక్క మొక్క కూడా ఎండిపోకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినట్లు తెలిపారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపంతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-గార్ల

మనస్తాపంతో జీవితంపై విరక్తి చెంది ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ రవీందర్ తెలిపిన కథనం ప్రకారం మండల కేంద్రంలోని గాంధీ పార్క్ బజార్ కు చెందిన నోముల ఉపేందర్ (45) అనే వ్యక్తి పేయింటర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఉపేందర్ గత కొంత కాలంగా మద్యానికి బానిసై, అనారోగ్యం తో బాధపడుతూ మనస్థాపానికి గురై జీవితం మీద విరక్తి చెంది తెల్లవారుజామున సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. ఉపేందర్ భార్య కృష్ణవేణిల మధ్య గతంలో గొడవలు జరగగా ఇద్దరు ఆడపిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లగా గత 15 ఏళ్ల నుండి ఉపేందర్ తల్లి వద్దనే ఉంటున్నాడు. తల్లి ఊరికి వెళ్లడంతో ఇంట్లో ఒక్కడే ఉంటూ తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడటంతో స్థానికులు గమనించి తల్లి కమలమ్మకు సమాచారం అందించారు. మృతుడి తల్లి కమలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రవీందర్ కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఏరియా హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు.

ప్రభుత్వ బడుల బలోపేతానికి 'అమ్మ' ఆదర్శ కమిటీలు: ఎంపీడీవో

నవతెలంగాణ-పెద్దవంగర



ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతో పాటు, బడుల అభివృద్ధిలో 'అమ్మ' లను భాగ స్వాములను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో వేణుమాధవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల నోడల్ హెచ్ఎం బుధారపు శ్రీనివాస్ తో పాటుగా, మండలానికి చెందిన గ్రామ సమాఖ్య అధ్యక్షులు, పాఠశాలల హెచ్ఎంలు, వివిధ శాఖల అధికారులతో కలిసి 'అమ్మ' ఆదర్శ పాఠశాల కమిటీల విధివిధానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కమిటీలకు చైర్మన్ గా గ్రామ సంఘం అధ్యక్షురాలు, కన్వీనర్ గా పాఠశాల హెచ్ఎంలు వ్యవహరిస్తారని, ప్రతి తరగతి నుంచి ముగ్గురు తల్లులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. రెండేళ్ల పాటు కొనసాగే ఈ కమిటీలు పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కు తీర్మానాలు చేసి అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. వీటితో పాటు విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించడం తో పాటు మధ్యాహ్న భోజనం నిర్వహణ, పాఠశాలకు ప్రభుత్వ పరంగా మంజూరైన నిధులు నిర్వహణ కూడా చూస్తారన్నారు. ఇక నుంచి పాఠశాలలో జరిగే అభివృద్ధి పనులు అన్నీ 'అమ్మ' ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారానే జరుగుతాయని చెప్పారు. జూన్ మొదటి వారంలోగా ఆయా ఎంపిక చేసిన పాఠశాలల్లో అభివద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, ఏపీఎం రమణాచారి, ఏఈ అశోక్, ఆయా గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షులు, ప్రధానో పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

నవతెలంగాణ-గార్ల

ప్రస్తుత వేసవికాలంలో విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతారాయం లేకుండా విద్యుత్ అధికారులు, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిఈ విజయ్ సిబ్బంది కి సూచించారు. స్దానిక విద్యుత్ సబ్ స్టేషను లో విద్యుత్ అధికారులు, సిబ్బంది తో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 కెవి పీడర్ నిర్వహణ,మధ్యలో ఉన్న పోల్స్ లో ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా, ట్రా న్స్ ఫార్మర్ లో ఇబ్బంది లేకుండా తదితర అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పలు సూచనలు చేశారు.గాలి దుమారాలను దష్టి లో ఉంచుకొని లూజు లైన్ రెస్టింగ్ చేయాలని వినియోగదారులు విద్యుత్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎడిఈ రమేష్, ఎఈ మహేందర్ బాబు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి వ్యాపారులదే ఇష్టారాజ్యం

వ్యాపారులకు కొమ్ముకాస్తున్న మార్కెట్ అధికారులు

వ్యాపారులు కుమ్మక్కై టెండర్ వేసినా

మందలించని మార్కెట్ సిబ్బంది

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి రైతులు కన్నెర్ర చేశారు. గత నాలుగు రోజుల నుండి మార్కెట్‌కు సెలవులు ప్రకటించిన విషయం తెలిసింద. బుధవారం మార్కెట్ ప్రారంభం కాగానే మిర్చి అధికంగా రావడంతో మిర్చి కొనుగోలు చేసే వ్యాపారస్తులు కుమ్మక్కై మరోరోజు సెలవు ఉన్నందున రైతు ఎటు పోలేని పరిస్థితిలో తమ అనుకున్న ధరకే రైతులు ఇవ్వాలని ఉద్దేశంతో కేసముద్రం ఇనామ్ జాతీయ వ్యవసాయ మార్కెట్‌లో రూ.9000 నుండి రూ.14,900 వరకు మిర్చి రేటు వేయడం జరిగింది. ఈ రేట్లను గమనించిన రైతులు మార్కెట్ కార్యాలయం చుట్టుముట్టి ఆందోళనకు దిగారు మిగతా మార్కెట్లలో ఖమ్మంలో రూ.20000, మహబూబాబాద్‌లో రూ.19వేలు, వరంగల్ మార్కెట్‌లో రూ.19వేలు ఉన్నందున రైతులు ఆందోళన చేపట్టడంతో పోలీసుల సహకారంతో వ్యాపారస్తులు పోలీసులు రైతులు మార్కెట్ కార్యాలయంలో చర్చలు జరిపి ఏడు గంటల 30 నిమిషాలకు వ్యాపారస్తులు వేసిన టెండర్ పై ప్రతి రైతుకు రూ.300 నుంచి రూ.1000 వరకు మిర్చి నాణ్యతను బట్టి రేట్లు వేయడం జరిగింది.

రైతులు దిక్కుతోచని పరిస్థితిలో వ్యాపారస్తులకు మిర్చి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కార్యక్రమంలో కేసముద్రం. వ్యవసాయ మార్కెట్ డిఎంఓ వెంకట్‌రెడ్డి, మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వేయ, పోలీస్ సిబ్బంది, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి సెక్రటరీ అమరలింగేశ్వరరావు, మార్కెట్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం: ఎంపీటీసీ

నవతెలంగాణ-మరిపెడ

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీటీసీ పులుసు చిరంజీవి అన్నారు. బుధవారం ఆమె మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలోని బస్టాండ్ సెంటర్‌లో మాజీ సర్పంచ్ నూకల కిషన్‌రెడ్డి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన సీతారామ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా రంజిత చిరంజీవి మాట్లాడుతూ ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో దప్పికతో ఉన్న ప్రజల కోసం మాజీ సర్పంచ్ కిషన్ రెడ్డి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి రోజు చలివేంద్రానికి మంచినీటిని సప్లై చేస్తున్న బోడపట్ల లింగన్న, బోడపట్ల యాకస్వామిలను అభినందించారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకన్న, మాజీ వార్డు సభ్యులు రవి, గడ్డం ఉపేందర్‌రెడ్డి, వెంకటనారయణ, గుండగాని సతీష్, గ్రామపెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

-అబ్బాయి పాలెంలో..

పాదచారుల దాహార్తిని తీర్చేందుకు గ్రామాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జన వికాస సంస్థ మండల కోఆర్డిరేటర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు. జన వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలోని మర్రిగూడెంలో జలదాన కార్యక్రమ దాతలు అలువాల సీతారాములు, శ్రీనివాస్ తండ్రి అలువాల భద్రయ్యల జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలు



ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీరుస్తు ఒదన్నారు. ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా ప్రతి రోజు స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సంస్థ సహా కోఆర్డినేటర్ జుజ్జూరి ఉపేంద్ర, డోనికెన ఉపేంద్ర, గ్రూప్ లీడర్లు, సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కమిటీలతో పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ-దంతాలపల్లి:

జూన్ 10 నాటికి మౌలిక వసతుల కల్పన పనులు పూర్తయ్యేలా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎంపికైన పాఠశాలల్లో ప్రతి ప్రభుత్వ పాఠశాల సంపూర్ణ నమూనా రూపొం దించాలని ప్రభుత్వ పాఠశాల పరిస్థితులను మెరుగు పరచడానికి పిల్లలకు మెరుగైన విద్య అందించడానికి అమ్మ ఆదర్శ కమిటీలు సకాలంలో పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యచరణ సమా వేశంలో మండల అభివృద్ధి అధికారులు మండల విద్యాశాఖ అధికారి రాములు, ఎంపీడీవో వివెక్రం, ఏఈ సందీప్, ఏపిఎం దివాకర్ రాయి, శ్రీదేవి 13 గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులపై మహిళా సంఘాల సం బంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ మౌలిక సదుపాయాల వసతి రూపకల్పనలో భాగంగా మండలంలో 29 పాఠశాలలు ఉండగా ఐదు నాట్ వర్కింగ్‌లో ఉంది, 11 పాఠశాలలు మన ఊరు మనబడి కింద ఎంపిక కాగా, మిగిలిన 13 పాఠశాల లు ఆదర్శ పాఠశాలల పథకంలో ఎంపిక అయ్యాయన్నారు.

ఈ పాఠశాలలో తాగునీటి సౌకర్యాన్ని కల్పించడం, విద్యుద్దీకరణ, మూత్రశాలల మరమ్మతులు, తాగునీరు ఏర్పాటు, బాలికలకు ప్రత్యేక మూత్రశాలల ఏర్పాటు, తదితర పనులను నాణ్యతతో ఏ విధంగా చేపట్టాలో అనే విషయంలో ఇంజనీర్ మండల అభివృద్ధి అధికారులు మండల విద్యాశాఖ అధికారులు సూచనలు చేశారు. మౌలిక వసతుల బాధ్యతను గ్రామ సంఘాలకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, గ్రామ సంఘాల అధ్యక్షులు కలిసి అమ్మ ఆదర్శ కమిటీలుగా రూపొందించామన్నారు. ప్రతి తరగతికి ముగ్గురు సభ్యులను ఎంపిక చేసి ఆదర్శ మహిళ కమిటీలో చోటు కల్పించడం జరుగుతుందని గ్రామ సంఘం అధ్యక్షులకి, ప్రధానోపాధ్యాయులకు జాయింట్ చెక్ పవర్ తో అమ్మ ఆదర్శ కమిటీలు ప్రత్యేక బ్యాంకు ఖాతాను వెంటనే ప్రారంభించాలని విద్యాశాఖ అధికారి సూచించారు. పాఠశాలలు పున ప్రారంభానికి ముందే తప్పనిసరిగా బాలికల మూత్రశాలలు, బాలుర మూత్రశాలలు తాగునీటి సరఫరా, తరగతి గదిలో ఉన్న మరమతులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. పాఠశాలలను అమ్మ ఆదర్శ కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను గుర్తించాలని అన్నారు. వాటికి ప్రతిపాదనలు రూపొందించి జూన్ 10 నాటికి మౌలిక వసతులు కల్పన పనులు పూర్తయ్యే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారని పాఠశాలల నమూనాను సంబంధిత ఇంజనీర్లతో ముందస్తుగా ఒక కాగితంపై రూపొందించుకోవాలని తెలిపారు. పనులు జరిగిన వెంటనే సంబంధిత బిల్లులను జిల్లా స్థాయిలో క్లియర్ చేయడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్ తెలిపారు. ఈసమావేశంలో ఎంఈఓ రాములు, ఎంపీడీవో వీవెక్రమ్, ఏఈ సందీప్, ఏపిఎం దివాకర్ రాయి, శ్రీదేవి ప్రధానోపాధ్యాయులు, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.